జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 14 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 98 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా..

మిగతా12లో..

## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

### వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా

మిగతా 2లో..



## విజయ్ మన మధ్యలో లేరన్న నిజాన్ని

# జీర్ణించుకోలేను

### పాలనలో తనదైన ముద్ర వేసిన నేత రూపానీ

- విజయ్ రూపానీ కుటుంబానికి మోడీ పరామర్శ
- అహ్మదాబాద్‌కు ప్రధాని
- ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ
- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ఘటనపై విమనాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ
- సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా
- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ



అహ్మదాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ మాజీ సీఎం విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అసువులు బాసిన వాళ్లలో విజయ్ రూపానీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. ప్రమాదం నేపథ్యంలో గుజరాత్ వెళ్లిన ప్రధాని మోదీ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగారు. అనంతరం విజయ్ రూపానీ ఇంటికివెళ్లి కుటుంబసభ్యులతో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీఎం మోదీ.. విజయ్‌భాయ్ మన మధ్య లేరనేది ఊహించలేనిదన్నారు. తనకు దశాబ్దాలుగా ఆయన తెలుసన్న మోదీ.. భుజం భుజం కలిపి.. తామిద్దరం కలిసి పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అత్యంత సవాలుతో కూడిన సమయాల్లో కూడా విజయ్‌భాయ్ వినయపూర్వకంగా కష్టపడి పనిచేసేవారని

మిగతా 2 లో..

## విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

- ఒక్కసారిగా వేయి డిగ్రీల ఉష్ణోగ్రత విడుదల
- సహాయక చర్యలకు తీవ్ర విఘాతం
- సహాయక చర్యలు పర్యవేక్షించిన అధికారుల వెల్లడి
- బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు
- పరిశీలించి సమగ్రనివేదిక ఇవ్వండి
- ఎయిర్ ఇండియాకు డీజీసీఏ ఆదేశాలు
- ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం
- దర్యాప్తులో కీలకం కానున్న డేటా



అహ్మదాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా

మిగతా 2 లో..

## మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం

### సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు

న్యూఢిల్లీ,జూన్13(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి సంబంధించి ఇద్దరు వైద్యులు సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణమే సుమోటోగా విచారణ చేపట్టి, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు అహ్మదాబాద్‌లోని బిజె మెడికల్

మిగతా 2 లో..

# ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య

### ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

### హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు

- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు

మిగతా 12 లో..

## సిఎంను కలిసిన కొత్త మంత్రులు

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.



## సిఎం రేవంత్‌ను కలిసిన సీపీఆర్వో మల్సూర్

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్యవ పిఎస్‌గా కూడా పని చేశారు.



తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్పటి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.

## నగరంలో పలుచోట్ల వర్షం

- చురుకుగా కదులుతున్న రుతుపవనాలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచన

హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాలపై వెళ్తున్న వాహనదారులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.

మిగతా 12 లో..





# ఇరాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

- మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి
- ఇరాన్ అణు శాస్త్రవేత్తలు కూడా మరణించినట్లు వెల్లడి

టెహ్రాన్,జూన్13(ప్రజాజ్యోతి): ఇరాన్ రాజధాని టెహ్రాన్ పై ఇజ్రాయిల్ మెరుపులు దాడులతో విరుచుకుపడింది. శుక్రవారం ఇరాన్ లోని నటాంజ్ యురేనియం కేంద్రంతో సహా కీలకమైన ఇరానియన్ అణు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులు చేసింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయిల్ జరిపిన ఈ వైమానిక దాడుల్లో ఇరాన్ అత్యున్నత సైనిక అధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బాఘేరితోపాటు- ఇస్లామిక్

మిగతా 12 లో..

## టాటా గ్రూప్ చరిత్రలో ఇదో చీకటి రోజు

- విమాన ప్రమాద ఘటనపై పారదర్శక విచారణ
- ఉద్యోగులకు పంపిన లేఖలో చంద్రశేఖరన్

అహ్మదాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): టాటా గ్రూప్ చరిత్రలో ఇది అత్యంత అంధకారమైన రోజుల్లో ఒకటని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా క్రాష్ గురించి మరోసారి స్పందించారు. శుక్రవారం ఉద్యోగులకు పంపిన భావోద్వేగమైన లేఖలో, చంద్రశేఖరన్ తన బాధను వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తాము షాక్‌లో ఉన్నామని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దీంతోపాటు- ఈ ఘటనపై తాము పూర్తి పారదర్శకంగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మాటలతో సాంత్వన ఇవ్వలేము. కానీ ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని లేఖలో పేర్కొన్నారు. ఎక్కడ తప్పు జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ తన సందేశంలో చెప్పారు. భారతదేశం, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ నుంచి విచారణా బృందాలు

మిగతా 12 లో..

# 16న విచారణకు రండి

## కేటీఆర్‌కు మరోమారు ఏసీబీ నోటీసులు

- ఏసీబీ కేసుల్లో నిజాలు తేలుద్దామా?
- లై డిటెక్టర్ పరీక్షకు సీఎం రేవంత్ సిద్ధమా
- ఎక్స్‌వేదికగా సవాల్ విసిరిన కేటీఆర్
- కక్షసాధింపు చర్య అని కవిత విమర్శలు
- ఏసీబీ నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే
- యధేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శలు



హైదరాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా

మిగతా 2 లో..

# సంపాదకీయం

## మితిమీరిన ట్రంపరితనం !

ట్రంప్ కాలుమోపి అప్పుడే ఆరునెలలు కావస్తోంది. ఈ ఆరు నెల్లలో అమెరికా పతననానికి పునాదులు వేశాడనే చెప్పాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో చేస్తున్న చేష్టలు వెగటు పుట్టిస్తున్నాయి. ఎంతగా అంటే అమెరికన్‌లే ట్రంప్‌ను ఏకి పడేస్తున్నారు. అధ్యక్షుడి చర్యలను ఈసడించుకుంటున్నారు. చివరకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇలా లాస్‌ఎంజిల్స్‌లో ఆందోళనలు పరాకాష్టకు చేరిన నిరసనలుగా చూడాలి. వారిపై మిటిటరీని ప్రయోగించడం, విదేశీ హస్తం ఉందని చెప్పడం, ట్రంప్ చేతగాని పాలనకు నిదర్శనంగా చూడాలి. అమెరికాలో ఎప్పటినుంచో వలసవ చ్చి అకడే కూలీనాలీ చేసుకుంటున్న వారిపై దాష్టీకం ప్రదర్శించడం ట్రంప్‌కే చెల్లింది. నిజానికి వారు లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇతర దేశాల ప్రజలు చెమటోడ్చి అమెరికా ఆర్థికవ్యవస్థను నిలబెడుతున్నారు. ఇది ట్రంప్ గమనించక పోవడం దౌర్భాగ్యం. ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెడుతూ పోతున్నాడు. తనకు తోచిన నిర్ణయాన్ని ప్రకటి స్తున్నాడు. ఇతర దేశస్తులను పురుగుల్లాగా చూస్తున్నాడు.. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని దింపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించడం అవివేక చర్య తప్ప మరోటి కాదు. ఆ రాష్ట్ర గవర్నరే దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటి కీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. కాకపోతే ఈ విషయంలో ట్రంప్ ముందున్నాడు. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు దిగారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ తీరుతో ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. నిజానికి చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధం గా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరిం చింది. అయితే వీరంతా చెమటోడ్చడం వల్లనే అక్కడి ప్రగతిరథచక్రాలు కదులుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారు కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇలాంటి వారివల్ల లాభాలు పొందుతున్న వారు మాత్రంకిమ్మనడం లేదు. వీరు వెళ్లిపోతే ఆయా పనులు చేసేందుకు అమెరికాలో ఒక్కరంటే ఒక్కరుకూడా మిగలరు. కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డాలస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019-21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు.వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు. తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు. లా÷- ఏంజిల్స్ భగ్గుమనడానికి కారణం కూడా ఇదే. ఎప్పుడో ఏళ్ల క్రితం వచ్చి అమెరికానే తమదేశంగా స్థిరపడిపోయిన వారిపై దాడి చేయడం దారుణం కాక మరోటి కాదు. వారు లేకుంటే ఏ పనీ నడవదని ట్రంప్‌కు కూడా తెలుసు. అయితే మూర్ఖుల నిర్ణయాలకు ప్రజలు బలి కావాల్సి ఉంటుంద్న నిజానన్ని ట్రంప్ రుజువు చేస్తున్నారు.

## బిడ్డ కోసం కలలు కన్న యువకుడు

నిజామాబాద్,జూన్13(ప్రజాజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓ యువకుడు ఆత్మహత్య కలకలం రేపుతోంది. సాయిలు అనే యువకుడు ఆస్పత్రి ఆవరణలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే సాయిలు బలవన్మరణానికి గల కారణాలు తెలిసి అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త మరణంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. అప్పుడే పుట్టిన బిడ్డ అనారోగ్యంతోమరణించడంతో ట్టుకోలేక పోయిన సాయిలు అనే యువకుడు ఉరేసుకుని ఆస్పత్రి ఆవరణలో మృతి చెందాడు. జిల్లాలోని జుక్కల్ మండలం మాహమ్మదా బాద్ గ్రామానికి చెందిన పానుగంటి సాయిలుకు కొద్ది నెలల క్రితం వివాహం జరిగింది. భార్య గర్భవతి కావడం, భార్యకు పురిటి నొప్పులు రావడంతో డెలివరీ కోసం ఆస్పత్రికి తీసుకొచ్చాడు. మరికొద్ది గంటల్లో తమకు బాబో, పాపో పుట్టబోతున్నారని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ వారి ఆనందం ఎంతో సేపు నిలవలేదు. డెలివరీ తర్వాత వైద్యులు చెప్పిన విషయంతో సాయిలు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సాయిలు భార్యకు పండంటి మగ బిడ్డ జన్మించాడు. దీంతో కుటుంబసభ్యులతో పాటు సాయిల ఆనందం అంతా ఇంతా కాదు. కానీ బాబు పుట్టిన వెంటనే అనారోగ్య సమస్యతో మరణించాడు. ఈ విషయాన్ని సాయిలుకు చెప్పారు ఆస్పత్రి సిబ్బంది. పుట్టిన బిడ్డను చూడాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న యువకుడికి కుమారుడి మరణవార్త విని చలించిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన సదరు యువకుడు ఆస్పత్రి ఆవరణలోనే ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన భార్య తీవ్రంగా విలపించింది. ఓ వైపు అప్పుడే పుట్టిన బిడ్డ, మరోవైపు కట్టుకున్న భర్త ఇలా బలవన్మరణం చెందడంతో ఆ భార్య బాధ వర్ణణాతీతం. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# 16న విచారణకు రండి

మొదటిపేజీ తరువాయి..

క్షేత్రంలో ఎండగడతాం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు..ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు-.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టు-బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టు-బడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీ-తో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

# విజయ్ మన మధ్యలో లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేను

మొదటిపేజీ తరువాయి..

మోదీ అన్నారు. పార్టీ సిద్ధాంతానికి దృఢంగా కట్టుబడి ఉండేవారని, ఉన్నత స్థాయికి ఎదిగి, వివిధ బాధ్యతలను నిర్వహించి, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంతోశ్రద్ధాశక్తులతో సేవలందించారని మోదీ కీర్తించారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అయినా, రాజ్యసభ ఎంపీగా అయినా, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా అయినా, క్యాబినెట్ మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా అయినా, ఆయనకు కేటాయించిన ప్రతి బాధ్యతలోనూ ఆయన ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన ప్రతిభను కనబరిచారని మోదీ చెప్పారు. విజయ్‌భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం



గుజరాత్ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆయన అనేక చర్యలు తీసుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు.

ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ



చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి..

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు- లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఏపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.

## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు-చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు- తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు- సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ-అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం

మొదటిపేజీ తరువాయి..

కాలేజీ రెసిడెంట్ వైద్యులతో సహా ఒక్కొక్కరికి రూ.50 లక్షల మధ్యంతర పరిహారాన్ని వెంటనే ప్రకటించాలని, వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, విమానయాన నిపుణులు, ఆర్థికవేత్తలు, బీమా సంస్థల నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు- చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. త్రివేణి కోడ్కనీ వర్సెస్ ఎయిర్ ఇండియా లిమిటెడ్ కేసులో సుప్రీంకోర్టు ఏర్పాటు- చేసిన సూత్రాల ప్రకారం.. బాధిత కుటుంబాలకు తుది పరిహారాన్ని ఈ కమిటీ నిర్ణయించాలని స్పష్టం చేశారు. దీనితో పాటు-, బాధిత కుటుంబాలు సుదీర్ఘ న్యాయ ప్రక్రియ ద్వారా వెళ్ళాల్సిన అవసరం లేకుండా.. పరిహారం క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించడానికి ఎయిర్ ఇండియా లిమిటెడ్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరారు. మృతులకు అర్హులైన బంధువులకు పునరావాస సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయాలని పిటిషన్‌లో కోరారు. అలాగే.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

## విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

మొదటిపేజీ తరువాయి..

స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు- పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. ప్రమాదం గురించి సమాచారం రాగానే మధ్యాహ్నం 2-2.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయిందని ఆ అధికారి వివరించారు. గతంలో మేం ఎన్నో సహాయక చర్యలు చేపట్టాం. కానీ, ఇలాంటి విపత్తును ఇంతకుముందెప్పుడూ చూడలేదు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడింది. క్షణాల వ్యవధిలోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో బయటపడే అవకాశం లేకుండా పోయింది. మేం పీపీఈ కిట్లు- వేసుకొని ఘటనాస్థలానికి చేరుకున్నా.. వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత స్థాయిలో ఉష్ణోగ్రత ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పలు పక్షులు, శునకాలు కాలిబూడిదయ్యాయి. ఎటుచూసినా శిథిలాలే కన్పించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికులను గుర్తించడం సవాల్‌గా మారిందని మరో అధికారి ఆ భయానక దృశ్యాలను గుర్తుచేసుకున్నారు.ఈ ప్రమాదంలో విమానంలోని 241 మందితో పాటు- వైద్యకళాశాల హాస్టల్‌లో ఉన్న 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ప్రమాదం ధాటికి చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయాయి. దీంతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని బోయింగ్ 787 విమానాల్లో భద్రతా తనిఖీలు చేపట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది. ఈ మేరకు తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అహ్మదాబాద్-గాట్విక్ ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన దృష్ట్యా.. బోయింగ్ విమానాల్లో మెరుగైన భద్రతా తనిఖీలు చేయాలి. సంబంధిత ప్రాంతీయ డీజీసీఏ కార్యాలయాల సహకారంతో తక్షణమే వీటిని చేపట్టాలని ఎయిరిండియాను డీజీసీఏ ఆదేశించింది. విమానాలు బయలుదేరే ముందు ఇంధనం పర్యవేక్షణ, క్యాబిన్ ఎయిర్ కంప్రెసర్, ఎలక్ట్రానిక్ ఇంజిన్ నియంత్రణ వ్యవస్థ, హైడ్రాలిక్ వ్యవస్థ, టేకాఫ్ ప్రమాణాల పున:పరిశీలన వంటి తనిఖీలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేసింది. వీటితోపాటు- ÷-లఫైట్ కంట్రోల్ ఇన్‌స్పెక్షన్‌ను ప్రవేశపెడుతున్నామని, ఇంజిన్ సామర్థ్యాలకు సంబంధించిన తనిఖీలను రెండు వారాల్లో పూర్తిచేయాలని ఎయిరిండియాకు సూచించింది. బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో గత పదిహేను రోజుల్లో తరచుగా సంభవించిన సమస్యలను వీలైనంత త్వరగా సమీక్షించుకోవాలని సూచించింది. సమీక్ష తర్వాత నిర్వహణ చర్యలను ముగించాలని తాజా ఆదేశాల్లో పేర్కొంది. సంబంధిత తనిఖీల నివేదికను డీజీసీఏకు అందజేయాలని సూచించింది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. బోయింగ్ కంపెనీకి చెందిన 787 డ్రీమ్‌లైనర్ విమానం క్రాష్ అయ్యింది. ఈ ప్రమాదంలో 241 మంది మృతిచెందగా ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. విమాన ప్రమాదం వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో భారత పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన బోయింగ్ విమానాలను తనిఖీ చేసి రిపోర్ట్ అందజేయాలని ఆదేశించింది. గత 15 రోజుల్లో బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాలలో వచ్చిన పునరావృత సాంకేతిక లోపాలు (స్నాగ్‌లు) సమీక్షించాలని, వాటికి సంబంధించిన అన్ని నిర్వహణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు- తెలిపింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్-కోపైలట్‌ల సంభాషణలన్నీ డీఎఫ్‌డీఆర్‌లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బాక్స్‌గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపింది.

### సంత కబీర్ దాస్ 2025 జాతీయ పురస్కారం అందుకొన్న

# భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్





**వాంకిడి జూన్ 13(ప్రజాజ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కార్ సంత్ కబీర్ దాస్ జాతీయ పురస్కారం 2025 అవార్డును బుధవారం రాత్రి మహారాష్ట్ర లో నీ నాగపూర్ పట్టణంలో అందుకొన్నారు.

పట్టణంలోని కామ్టీలోని సంత్ కబీర్ దాస్ లైబ్రరీ,బుద్ధ విహార్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కబీర్ దాస్ జాతీయ స్థాయి 627వ జయంతి వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని ఈ అవార్డు ప్రదానం చేశారు. వివిధ రంగాలల్లో అణగారిన సమాజం కోసం నిరంతరం పనిచేస్తూ, వారిని చైతన్య వంతులుగా చేయడానికి చేస్తున్న వారి కృషికి గుర్తింపుగా ఈ అవార్డు ను అంద చేశారని పేర్కొన్నారు.

నేపాల్ దేశ ఆరోగ్య శాఖ మంత్రి, శత్రుఘన్ ప్రసాద్ సింగ్,ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు, మాజి న్యాయమూర్తి,సత్య శోధక్ శివ దాస్ నారాయణ మహాజన్, సావిత్రిబాయి పూలే వంశస్థులు అఖిలభారత కవిస మేడం అధ్యక్షులు నివాస్ పాటిల్,తోపాటు అనేకమంది సామాజిక వేత్తల చేతుల మీదుగా కుటుంబ సభ్యులతో కలిసి ఈ అవార్డు అందుకొన్నట్లు భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు. ఈ అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ మరియు తతాగత్ బుద్ధుడి సత్య మార్గాన్ని మరింత బాధ్యత ప్రజలలో చేరవేసి చైతన్యం చేయవలసి ఉందనీ ఆయన అన్నారు.

ఈ అవార్డు కోసం తనను ఎంపిక చేసిన అఖిల భారతీయ అంబేద్కర్, సాహిత్యం మరియు సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధు బావుల్కర్, క్రాంతికారి సంత్ కబీర్ దాస్ అకాడమి జాతీయ అధ్యక్షులు ఫుల్ ఝులే(నాగపూర్), అదేవిధంగా ఈ ఈ సమాజానికి సేవ చేసే అదృష్టాన్ని కల్పించిన బౌద్ధ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ద్వీచక్రవాహనం ఢీకొని ఒకరు మృతి



**వాంకిడి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలంలోని ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా ద్వీచక్రవాహనం ఢీకొని మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలోని 363 జాతీయ రహ దారిపై చోటుచేసుకుంది. ఎస్సై ప్రశాంత్ తెలి పిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గేడం సోమేశ్వర్(30) అనే వ్యక్తి ఉదయం 10 గంటల సమయంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో పని ముగించు కుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సోమేశ్వర్ నివాసం ఎమ్మార్వో కార్యాలయానికి సమీపంలోనే ఉండగా నడుచు కుంటూ ఇంటికి వెళ్తున్నాడు. 363 జాతీయ రహదారి దాడుతున్న క్రమంలో మహారాష్ట్ర వైపు నుంచి ఆసిఫాబాద్ వైపు వెళ్తున్న టీఎస్ 20 సి 0104 నంబరు గల ద్వీచక్రవాహానం వేగంగా ఢీ కొట్టింది. దీంతో సోమేశ్వర్ తలకు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ద్వీచక్రవాహన దారుడు కొమురం మల్కుకు సైతం రక్తపు గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమేశ్వరు తీవ్ర రక్త స్రావం కావడంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. కొమురం మల్కు పరిస్థితి విషమంగా ఉంది. మృతుడి తమ్ముడు గేడం సూరజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచాలి

**- శిథిల భవనాల కూల్చివేతకు తక్షణ చర్యలు**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్13, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, బడిబాట, శిథిల పాఠశాల భవనాల గుర్తింపు, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టే ముందస్తు చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. గత విద్యాసంవత్సరం అంగన్వాడి విద్య పూర్తి చేసిన పిల్లలందరినీ సమీప ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో విద్యార్థుల ప్రవేశ శాతం పెంపుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాల గుర్తింపు, బడి బాట కార్యక్రమం అమలుపై మండలాల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల వారిగా డ్రాప్ అవుట్ విద్యార్థుల సమాచారం సేకరించి, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులతో చర్చించి, పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 163 పాఠశాలల్లో 302 తరగతుల గదులు శిథిలావస్థకు చేరినట్లు గుర్తించామని, అత్యంత ప్రమాదకరంగా ఉన్న భవనాల కూల్చివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా శిథిల భవనాల వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రారంభ దశ నుంచే ప్రజలకు మొక్కలు పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ప్రాంగణాలలోని ఖాళీ ప్రదేశాలు, చెరువుల గట్లు, ప్రాజెక్టులు, చెరువుల కాలువలు, రోడ్లకు



ఇరువైపులా విరివిగా మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాలను సందర్శిస్తూ వ్యాధుల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ రామారావు, జెడ్పీ సీఈఓ గోవింద్, డిపిఓ శ్రీనివాస్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డిఎంఅండ్ ఎచ్ఓ రాజేందర్, ఎంపీడీవోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధన్నూర్ బి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం





**బోథ్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ధన్నూర్ బి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించినట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఒకటవ తరగతి లో ప్రవేశం పొందిన 26 విద్యార్థులకు వేదపండితులు మంత్రోత్సవాలతో అక్షరాభ్యాసం చేయించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక స్థోమత లేని తల్లి దండ్రుల పిల్లలే ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటున్నారని, వారి పిల్లలను బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రమునకు తీసుకువెళ్లి అక్షరాభ్యాసం చేయించే స్థోమత లేకపోవడంతో అటువంటి వారికి పాఠశాలలోనే అక్షరాభ్యాసం చేయించినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి మహ్మద్ హుస్సేన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డే, ఉపాధ్యాయ సిబ్బంది రాథోడ్ సవిత, స్వప్న,మాడ ప్రశాంత్ కుమార్,బోనగిరి సారిక,వి.డి.సి అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,మాజి అధ్యక్షులు ఇంద్రారెడ్డి, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం

**- సోనాల వైద్యాధికారి నవీన్ రెడ్డి**





**బోథ్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ది వేడుకలలో భాగంగా 16వ రోజు శుక్రవారం సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత ఆసుపత్రి సిబ్బంది కి గ్రామ ప్రజలకి ప్రాణాయామం, ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమములో సోనాల వైద్యాధికారి నవీన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని తెలిపారు. అలాగే ఆత్మ న్యూనత ప్రభావానికి లోను కాకుండా కోపం ,నిద్రలేమి తగ్గించుకోవచ్చు అని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గడమే కాకుండా ఇతర అలవాట్ల నుండి దూరం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల ఆసుపత్రి సూపర్వైజర్ కవిత, సంధ్య, ఫార్మసీ ఆఫీసర్ మనోహర్,నర్సింగ్ ఆఫీసర్ చంద్రబాగ, జమున, లక్ష్మణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న మారాజు ఉమేష్





**బోథ్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో గల బస్టాండ్ సమీపం వద్దనున్న న్యూ కాలనీ లోని ప్రధాన మార్గం మొత్తం బురదమయంగా మారింది. దీంతో కాలనీవాసులు ఆ నోట ఈ నోట నే కాకుండా ముఖ్యంగా సోషల్ మీడియాలో చట్ల ఉమేష్ చేస్తున్న సేవలను చూసి బురద దారి మార్గాన్ని బుధవారం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చట్ల ఉమేష్ మంచి మానవత్వంతో ఆలోచించి స్వయంగా బురదమయంగా ఉన్న దారిని చూచి చలించి గురువారం ఎర్ర మొరం పోయించి బురద దారి కష్టాలకు చెక్ చెప్పారు. అన్నా అని ఒక్క పిలుపుకే స్పందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా శుక్రవారం కాలనీవాసులు తమ కాలనీలో ఉమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం నరేందర్ రెడ్డి, రాంబత్తుల రాజేశ్వర్, మార శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బైరి వెంకటస్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

**బోథ్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. దీంతో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించినట్లు ఎన్ఎస్ఈ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రదీప్ న్యూరో హాస్పిటల్ కి చెందిన డాక్టర్ మనోజ్ భరత్ చేతుల మీదుగా విద్యార్థు లకు బహుమతులను ప్రధానం చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ భరత్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్‌లో మరింత ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని చెప్పారు. అలాగే మరింతగా శ్రమించి ఎన్నో విజయాలను అందుకోవాలని బ్యాడ్మిం టన్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ ఆర్గనైజర్ కిషోర్, వన్నెల భూమన్న, సందీప్, అనుముల రాజేశ్వర్, ముత్యం, డాక్టర్ అవినాష్, భరత్ మాణి క్యం, శిక్షకుడు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.





## అటవీశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 13 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ జిల్లా కార్యాలయంలో అడవి రహదారి అనుమతులు మొబైల్ టవర్లు మొదలైన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహణ ఈ సమావేశానికి ఎంపీ గేడం నాగేష్ ఎమ్మెల్సీ దండే విట్టల్ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సమక్షంలో సమీక్ష సమావేశం సమావేశంలో యూజర్ ఏజెన్సీ స్థాయిలో సహా వివిధ స్థాయిలో అనుమతులు పెండింగ్లో ఉండటానికి గల కారణాలను జిల్లా అడవి శాఖ అధికారి నిరంజన్ కుమార్ వివరించారు. అలాగే భూ పరిరక్షణ రిజర్వేకు సంబంధించిన వివిధ అపోహలను జిల్లా అటవీశాఖ అధికారి తొలగించారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ హక్కులతో సహా భూమిపై హక్కులు కొనసాగుతాయని ఏ గ్రామాన్ని తరలించబోమని స్పష్టంగా వివరించారు ప్రజల హక్కులను దూరం చేయబడవని చిన్న అటవీ ఉత్పత్తుల వంటి వారి ప్రస్తుత హక్కులను అనుభవిస్తూనే ఉంటారన్నారు సమావేశంలో ఆర్ అండ్ బిఆర్ఆర్ విద్యుత్ ఐటీడీఏ బిఎస్ఎన్ఎల్ ఎయిర్టెల్ వంటి ఇతర విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## కొత్త గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమితులైన జూపల్లి కృష్ణారావు నీ కలసిన

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఖానాపూర్ జూన్ 13 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొత్తగా నియమితులైన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీ హైదరాబాద్ కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి గిరిజన సమస్యలతో పాటు ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు

## భూభారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారం



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 13 :** భూభారతి రెవిన్యూ సదస్సులలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని బజార్ హత్నూర్ డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని కొలారి గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రైతులు వారికి ఉన్న ప్రతీ సమస్య పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించాలని, తహసీల్దార్ పరిధిలో పరిష్కారం అయ్యేవాటిని ఇక్కడే పరిష్కారం చేస్తామని అన్నారు. మా పరిధిలో పరిష్కారం కానీ వాటికీ పై అధికారులకి నివేదించి వారి ఆదేశాల మేరకు సమస్యలు తెరుస్తామన్నారు. వరాసతు, సాధాబైనామా, భూ పంపకాలు, వారసుల పట్టాలు, భుదాన్, సీలింగ్ తదితర మొదలయినా వాటికీ సంబంధం గల సమస్యలు, రైతుల చేళ్లకు రాకపోకలు ఇబ్బందిగా ఉన్న దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఈ రోజు కొనసాగిన భూ భారతి రెవిన్యూ సదస్సులలో పలువురు రైతులు కొలారి గ్రామంలో (40) దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్, డిటీ పవార్ హీరాలాల్, ఆర్ఐలు నూర్ సింగ్, రెవిన్యూ సిబ్బంది స్రవంతి.ఆశాతాయి.రమేష్. గౌతమ్.చైర్మన్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**ఖానాపూర్ జూన్ 13(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జరిగింది ఇందులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు పాఠశాలలన్నింటిలో పండుగ వాతావరణంతో అలంకరించి స్థానిక రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు ఏఐపిసి కమిటీ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం జరిగినసాంస్కృతిక కార్యక్రమాలు వివిధ పాఠశాలల్లో ఆకట్టుకున్నాయి.

## వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని గంగపుత్రుల ఊరేగింపు



**ఖానాపూర్ జోన్ 13 (ప్రజాజ్యోతి) :** ఈ ఏడు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలంటూ ఖానాపూర్ పట్టణంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి గొల్లిన పండగ ఆశీర్వాదంతో రైతులు మత్స్యకారులు అనుకున్న పనులు జరగాలని కోరారు. అన్ని విధాలుగాగంగమ్మ తల్లి ఆశీర్వాదంతో పిల్లపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని పండగ ఘనంగా నిర్వహించి తల్లికి మోక్కులు చెల్లించుకున్నరు ఈ సందర్భంగా పట్టణంలో పలు వీధుల్లో ఊరేగింపు చేసి గంగపుత్రులు ఆటపాటలతో ఆనందం పంచుకున్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ జూన్ 13(ప్రజాజ్యోతి) : కొత్త మంత్రివర్గంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్‌ను హైదరాబాద్ కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జో పటేల్ కోరారు.

# ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుటపై అవగాహన





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 13 (ప్రజా జ్యోతి):** శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో కమీషనర్ %ఆ% డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుటపై మరియు సీజీనల్ వ్యాదులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మక్తల్ మున్సిపాలిటీ 12 వ వార్డు ఆజాద్ నగర్ కాలనీలో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుట, బ్లీచింగ్ వేయుట మరియు సీజీనల్ వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తల గురించి ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) గురించి, ప్లాస్టిక్ కవర్ల వాడకము గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలం దృష్ట్యా మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రధాన డ్రైనేజ్ కాలువలలో పూడిక తొలగించడం జరుగుతుందని కమీషనర్ అన్నారు. పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాలువలలో పూడికతీయుటలో భాగంగా 3వ వార్డు మారుతి నగర్ చౌక్ లో ఉన్న పెద్ద మురికి కాలువలను ప్రైవేట్ లేబర్ లతో పూడిక తొలగింపు కొనసాగుతుంది. ఇట్టి కార్యక్రమం లో భాగముగా మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ ఏన్విరాన్మెంటల్ ఇంజనీర్,వార్డ్ అధికారి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి. లు,. మహిళా సంఘ సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో

# పాల్గొన్న మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు







**గద్వాల జూన్13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఉదయం 9:30 గంటలకు ఎంపీహెచ్ఎస్ కేటీ దొడ్డి,యూపీఎస్ గువ్వలదిన్నె,వాగుతాండా,నందిన్నె పాఠశాలల యందు 1వ,తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం మండల విద్యాధికారి వెంకటేశ్వర్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ,ఉపాధ్యాయులు చేయించడం జరిగింది.అదే విదంగా పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు,బట్టలు,నోట్ పుస్తకాలు ఇవ్వడం మరియు బాడిబాటలోని విద్యార్థులయొక్క అడ్మిషన్స్ తీసుకోవడం అదే విదంగా మహిళా సమాఖ్య ఆఫీస్ యందు స్టిచ్చింగ్ చేసిన బట్టలను పరిశీలించి త్వరగా మండలంలోని అన్ని పాఠశాలలకు అందించాలని ఏపీఎం జయన్నకి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సి ఆర్ పి లు పాపయ్య,యుగేందర్, శివరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎంపీఓ వినతిపత్రం



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్13:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామ నివాసి బాలమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు ఎంపీ ఓ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్,మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎంపీఓ రామన్న కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమం లో సాయిలు, సీపీఎం నాయకులు బింపూర్ హన్మంతు, సదానందం, హన్మంతు, పాల్గొన్నారు.

## కొత్తకోట దయాకర్ రెడ్డి

# ఘనంగా నివాళులు అర్పించిన అభిమానులు

- ఎందరో కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుంది: వడ్వాట్ రవీందర్







**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 13 (ప్రజా జ్యోతి):** దివంగత నేత మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం కేంద్రంలో దయాకర్ రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత నేత మాజీ శాసనసభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి చిత్రపటానికి ఆయన అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్వాట్ రవీందర్ మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం పార్టీలో కీర్తిశేషులు దివంగత నేత మాజీ శాసనసభ్యులు దయాకర్ రెడ్డి నాయకత్వంలో పనిచేసినటువంటి జ్ఞాపకాలను ఆయన గుర్తు చేసుకున్నారు. మక్తల్,దేవరకద్ర నియోజకవర్గాలు రెండు కళ్ళుగా భావించి ప్రజల్లో చేరగని ముద్ర వేసి దేశంలో ఒకే పార్టీలో ఉండి భార్యాభర్తలు శాసనసభకు వెళ్ళిన ఘనత కొత్తకోట సీతదయాకర్ రెడ్డి దంపతులదన్నారు. కార్యకర్తలను ప్రేమతో పేరు పెట్టి పిలిచి వాల కష్ట సుఖాల్లో తోడు ఉంటూ కార్యకర్తను తమ సొంత కుటుంబాల్లో ఒక్కడిగా భావించేవారని, తన ఇంటికి వేళ్ళినా ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టి కడుపు నింపిన గుణం ఆయనది. ఆయన మన మధ్య ఇప్పుడు లేకపోయినా ఇప్పుడికీ ఆయనను కార్యకర్తలు గుర్తు చేసుకున్నప్పుడల్లా వాళ్ళ హృదయాలు కన్నీటితో తడుస్తూనాయి అంటే దయాకర్ రెడ్డి అంటే ఏంటో దానికి నిదర్శనం ఇదే ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎందరినో నాయకులుగా తయారుచేసినారు,కార్యకర్త స్థాయి నుంచి నాయకులుగా తీర్చిదిద్దారు. ఆయన తయారుచేసిన నాయకుల్లో నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక్కరూ అన్నారు. దయాకర్ రెడ్డి ఆశయ సాధనలో మనం అందరం భాగం అవుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య,ఉపసర్పంచ్ సుధాంజనేయులు, యాకుబ్ అలీ, పూంజనూర్ మహాదేవ్, వేణుగోపాల్, బివియన్ నరేష్, తాయప్ప, వాకిటి వాభి, మారెప్ప, టి.రమేష్,రవి, సురేష్, మహేష్, కృష్ణ రెడ్డి, పి.నర్సింలు ఆంజనేయులు గౌడ్, మహాదేవ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేయాలి

- విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త త్రివేణి
- రైతులకు ఉపయోగకరంగా రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం



**కల్వకుర్తి జూన్ 13 (ప్రజా జ్యోతి):** రైతులు పంటలు వేసే ముందు భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణంగా పంటలు సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుందని విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త త్రివేణి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు రైతులకు పంటకు అనుగుణంగా భూసార నిర్వహణపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్త త్రివేణి మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువులు కలుపు మందులు మరియు పురుగుమందులు వాడే విధానం గురించి వివరిస్తూ యూరియా వాడే విధానాన్ని వాడవలసిన మోతాదులో వాడాలి ఎక్కువగా యూరియా వాడటం వల్ల పంటల్లో జరిగే నష్టాల గురించి చెప్పారు సాగు ఖర్చులను ఎలా తగ్గించుకో పోవాలి అధిక దిగుబడులు ఎలా సాధించాలి అంశాలపై వివరించారు అవసరం మేరకు రసాయన ఎరువులు పంట పొలాల్లో వాడాలని వారు తెలిపారు. సేంద్రియ వ్యర్థాలను ఎలా వాడుకొని అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ప్రాధాన్యత మరియు సమతులిత ఎరువుల వినియోగం అలాగే రైతుల విలువదారిత ఉత్పత్తుల ద్వారా అధిక ఆదాయం సాధించవచ్చని నూతన పంటల ఎంపిక మరియు ఆధునిక పద్ధతుల్లో సాగు చేయాలన్నారు. వ్యవసాయ రైతులు నాణ్యమైన విత్తనాలను తయారు చేసుకోవచ్చని తెలిపారు యూనివర్సిటీ సేవలు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీలను ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అగ్రికల్చర్ ఏఈఓ రామచంద్రయ్య పిఎసిఎస్ డైరెక్టర్ పుల్లారెడ్డి, రైతులు మదన్ మోహన్ రావు, శ్రీధర్ రెడ్డి, పురం రాంరెడ్డి, రంగయ్య, సుధాకర్ రెడ్డి, ఆవ రామచంద్రయ్య, రాములు, పాండు, పర్వత్ రెడ్డి, రామ్ రెడ్డి, మంగలి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోండి



**దేవరకద్ర జూన్ 13 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని జిను గు రాల గద్దగూడెం గ్రామంలో శుక్రవారం అధికారులు భూ భారతి పై రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ప్రతమము నిర్వహిస్తున్న ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేయడం జరిగినది అధికారులు తెలిపారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య , ఉప తాసిల్దార్ దీపిక, శరత్ నాయక్ సంతోష్ భక్తరాజ్ నరసింహ నరసింహులు నరేష్ పార్టీ కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# మద్దెల బండ తాండలో అక్షరాభ్యాస కార్యక్రమం



**మల్లకల్ జూన్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలంలోని మద్దెల బండ తాండ లోని ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థినీ,విద్యార్థులచేత అక్షరాభ్యాసం చేయించారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ వహించాలని,ప్రతి రోజూ పాఠశాలకు హాజరయ్యే లా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరేష్ బాబు, జగదీష్,అంగన్వాడీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**దేవరకద్ర జూన్ 13 (ప్రజాజ్యోతి** మండల పరిధిలోని అడవి అజిలాపూర్ ప్రాథమిక ఉన్నంత పాఠశాల నందు శుక్రవారం నందు బడిబాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు గౌరీ శంకర్రావు, ఉపాధ్యాయులు భీమ్సేన్, విజయలక్ష్మి, సత్యమ్మ, ఉమామహేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నూతనంగా చేరిన విద్యార్థులకు సత్యమ్మ అనే ఉపాధ్యాయురాలు పలకలను సొంత ఖర్చులతో అందజేయడం జరిగింది.

# రైతుల శాశ్వత రక్షణ కోసం కొత్త విత్తన చట్టాన్ని ప్రభుత్వం తెస్తుంది

# రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి









**గద్వాల జూన్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రైతులు ఎదుర్కొంటున్న పత్తి విత్తనాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా,కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులను బలపరిచే కొత్త విత్తన చట్టం త్వరలో అమలులోకి రానుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధ్యక్షతన విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు,సమస్య పరిష్కారానికి అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు, రైతుల ప్రతినిధులు,సీడ్ ఆర్గనైజర్స్,కంపెనీల ప్రతినిధులు వారి వారి అభిప్రాయాలను కమిషన్ కు వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ రైతులు శ్రమతో సాగు చేస్తున్న పత్తి పంట దేశీయంగా మాత్రమే కాకుండా చైనా వంటి దేశాలకు పోటీ ఇవ్వగల స్థాయిలో ఉందని,ఇది రాష్ట్ర గర్వకారణమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు పథకాలు,కొత్త విధానాలను అమలుచేస్తుండటం రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు.గద్వాలలో పత్తి విత్తనాల సమస్యలు తీవ్రంగా ఉండటంతో,కమిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.రైతులు పత్తి విత్తనాల ఫెయిల్,అధిక వడ్డీ రేట్లతో అప్పుల్లో కూరుకుపోతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీవ్రంగా బాధించేదిగా ఉందని తెలిపారు.రైతుల శాశ్వత రక్షణ కోసం కొత్త విత్తన చట్టాన్ని ప్రభుత్వం15%-%20 రోజుల్లో తీసుకురాబోతుందని,ఇది విత్తన కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులకు రక్షణ కల్పించనుందని చెప్పారు.గతంలో ధరణి చట్టం వల్ల భూముల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో,నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా వాటిని పరిష్కరిస్తుందని,అలాంటి చర్యలు తీసుకువచ్చిందని,ఇదే విధంగా విత్తన చట్టం కూడా రైతులకు మేలు చేసే విధంగా రూపొందించబడుతోందని తెలిపారు.వ్యవసాయ రంగంలో మహిళలకు ఎదురవుతున్న సమస్యలను కూడా పరిగణలోకి తీసుకుంటామని,మహిళా రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అన్నారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న సమస్యపై కమిషన్ స్పందించి న్యాయం చేసిందని గుర్తుచేశారు.గద్వాలలో విత్తనాల నాణ్యత,సరఫరా,కంపెనీల బాధ్యతపై స్పష్టత ఉండేందుకు రైతులకు మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా కంపెనీలతో సంబంధం పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వడ్డీ వ్యాపారం చేసే మనీ లెండర్లు లైసెన్స్‌తో పాటు ఆర్బీఐ నిబంధనల మేరకు వ్యవహరించాలని, లావాదేవీలపై కాలానుగుణంగా ఆడిట్ జరపాలని అధికారులను ఆదేశించారు. అన్నదాతే దేశానికి వెన్నెముక అనిరైతే రాజు అనే సత్యాన్ని గుర్తుపెట్టుకొని ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు.కమిటీ సభ్యులు కెవి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ,సీడ్ పత్తి విషయంలో ఆర్గనైజర్లపై రైతులకు నమ్మకం లేకపోవడం వల్ల అందరికీ నష్టం జరుగుతుందని అన్నారు.ఆర్గనైజర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తూ,త్వరలోనే కొత్త చట్టం ద్వారా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కమిటీ సభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ, 2005 లో ఏర్పాటు చేసిన ఒప్పంద వ్యవసాయ చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. రైతుకు నష్టం వాటిల్లినప్పుడు కంపెనీ భరించాల్సిన రిస్కును రైతులు భరించడం ఇబ్బందికరంగా ఏర్పడిందన్నారు.భూమి హక్కు ప్రతి ఒక్కరికి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో 60%-%70% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడగా,దానికి సంబంధించి 50కి పైగా చట్టాలు ఉన్నాయని,వాటిపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం భూమి,విత్తనం,మార్కెట్ రంగాల్లో అభివృద్ధి కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చి రైతులకు మేలు చేకూరుస్తుందని తెలిపారు.ఇప్పటికే భూభారతి చట్టం అమల్లోకి వచ్చినట్లే,విత్తన చట్టం కూడా త్వరలో అమలులోకి వస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు.రైతుల అభిప్రాయాలను తెలుసుకున్న విధంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.జిల్లాలో పత్తి విత్తనాల ప్రధాన ఆదాయ మార్గం కావడంతో సుమారు 30 వేల ఎకరాల్లో సాగు కొనసాగుతూ 40 వేల మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు.అందుకే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొత్త విధానాలు,చట్టాలు రూపొందించే పనిలో ఉన్నదని తెలిపారు.రైతుల నుంచి సూచనలు స్వీకరించి,వాటిని పాలసీ మేకింగ్‌లో భాగంగా తీసుకుంటామని పేర్కొన్నారు.జిల్లాలో విత్తనాల సమస్యలపై పూర్తి అవగాహనతో సమీక్ష చేసి,క్రమపద్ధతిలో తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కంపెనీల నుంచి స్పష్టమైన డేటాను సేకరించి, ఫెయిల్యూర్ అయిన విత్తనాలపై పూర్తి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.మనీ లెండింగ్ యాక్ట్,ఒప్పందాలపై స్పష్టత కోసం ఎస్.ఓ.పి తయారుచేసి తగిన చర్యలు తీసుకుంటామని,రైతుల శ్రేయస్సే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధిత సమస్యల పరిష్కారం పై వినతి పత్రాలను సేకరించారు.అంతకు ముందు పుటన్‌పల్లి గ్రామంలో పత్తి విత్తనాల పంటలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి,రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ అలివేలు,కమిటీ సభ్యులు రాములు నాయక్,సునీల్ కుమార్,రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్,కేవీ.నర్సింహా రెడ్డి ,మార్కెటింగ్ భవాని,అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,జిల్లా అధికారులు, సీడ్ పత్తి ఆర్గనైజర్లు,కంపెనీ ప్రతినిధులు,రైతులు,రైతు సంఘాలు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉకల్ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

- ఎంఈఓ శ్రీనివాస్



రాయపర్తి, జూన్ 13, ప్రజా జ్యోతి : రాయపర్తి మండలం లోని ఎం.పీ.పీ .ఎస్ ఉకల్ పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా రాయపర్తి మండల విద్యాశాఖ అధికారి వి.శ్రీనివాస్ పాల్గొని నూతనంగా పాఠశాలలో చేరిన 6 గురు పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, అనిత, శ్రీనివాస్, సురేష్, అలాగే జెడ్పిహెచ్ఎస్ ఉకల్ పాఠశాల నుండి శిరీష నాగేశ్వర్, సంకూరి రాజు, సంధ్య, రాజేశ్వరి, రామ్మూర్తి, విజయ తదితర ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు



మహాముత్తారం, జూన్ 13. ప్రజాజ్యోతి : మండలంలోని ములుగుపల్లి గ్రామ బీజేపీ నాయకులు అయిత అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాముత్తారం మండల అధ్యక్షులు పూర్ణ చందర్ సారథ్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి సమక్షంలో ములుగుపల్లి గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులు దేవేందర్, రాకేష్, కృష్ణ, దేవేందర్ బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు పాగే రంజిత్, రాజయ్య, దుర్గం తిరుపతి, జిల్లెల్ల శ్రీశైలం యాదవ్,నరేష్, అరుణ్, పంగ రాజేష్, తిరుపతి రెడ్డి,డా.రఫీ బీజేపీ నాయకులు ఉన్నారు.

## పేదింటి బిడ్డకు మేనమామైన వేళ...

- కార్యకర్త పుత్రికల కర్ణవేదనంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట దంపతులు



మహాముత్తారం,జూన్ 13. ప్రజాజ్యోతి : మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన జర్పుల ప్రమీల విజేందర్ దంపతుల కుమార్తెలు రాజేశ్వరీ, స్వర్ణలతలకు కర్ణవేదన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ ఇద్దరు చిన్నారులకు మేనమామలా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్%--%శైలజ దంపతులు ముందుండి కర్ణవేదన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఎక్కడైనా ఒక రాజకీయ నాయకుడు తన కార్యకర్త ఇంట్లో జరిగే వేడుకలకు వీఐపీల వచ్చి వెళ్తుంటారే కానీ ఆ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉండి ఆ ఇంటిలో ఒక స్థానాన్ని తీసుకుని ముందుకు నడిపించడం ఎక్కడా చూడలేదని, ఇది మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతుల గొప్పతనమంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

## సొంత ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి



చిట్యాల(ప్రజాజ్యోతి) జూన్ 13 : సొంత ఇల్లు, గుంట భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించకుండా మంజూరు అయిన పేర్లను తొలగించి అనర్హులకు కేటాయించడం సరైనది కాదని హెచ్చరించారు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అర్హులైన నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్,బి ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు నవీన్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు ఎరుగొండ రాజేందర్, మడికొండ రవీందర్ రావు, జిల్లా మండల నాయకులు దామెర రాజు, వీరాస్వామి, పెరుమాండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలి

- వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు





వాజేడు, జూన్ 13, (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వాజేడు మండలం లోగల ధర్మవరం గ్రామ సమీపంలోని గోదావరి పరి వాహక ప్రాంతంలో గల పట్టా ల్యాండ్ ఇసుక క్వారీలో అక్రమంగా ఆరు మీటర్ల నుండి ఏడు మీటర్ల లోతు వరకు ఇసుకను తీసి తరలిస్తున్న ఇసుక కాం ట్రాక్టర్లపై చర్యలు తీసుకో వాలని తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం నాయకులు శుక్రవారం ఇసుక క్వారిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ పట్టా ల్యాండ్ ఇసుక క్వారీ చట్టం ప్రకారం సుమారు రెండు మీటర్ల లోతు వరకు ఇసుకను తీయాలని ప్రభుత్వం అనుమతులు ఇస్తే కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగ ఏడు మీటర్ల లోతు వరకు ఇసుకను తీసి తరలిస్తున్నారని, ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, దీనివలన గోదావరి ఒడ్డున ఆనుకుని ఉన్నటువంటి పంట పొలాలు గోదావరి వరదలు వచ్చినప్పుడు వరదలకు కొట్టుకుపోయే పరిస్థితులు ఉన్నాయని, ప్రతి సంవత్సరం సుమారు వందల ఎకరాలలో ఒడ్డు కొట్టుకుపోయి ఇసుక మేటలలో కలిసిపోతున్నాయని, కావున ఉన్నతాధికారులు తక్షణమే ధర్మారం ఇసుక క్వారిని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుకను తీసే విధంగా చూసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గగ్గూరి రమణయ్య, మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, ధర్మవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, మండల కోశాధికారి పానెం సురేష్, రాష్ట్ర నాయకులు అల్లి సూరిబాబు, బొల్లె సూర్యం, బొల్లె శ్రీరాములు, వాజేడు మండల ఉపాధ్యక్షుడు తునూరి రఘుబాబు, సంఘం యువ నాయకులు బొల్లె దేవ, అయ్యవారిపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గార రాంబాబు, దర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో విమాన ప్రమాద ఘటన దిగ్భ్రాంతికరం

- మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలి
- ప్రమాద సంఘటన నా హృదయాన్ని కలచివేసింది - టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



టేకుమట్ల జూన్ 13 ప్రజాజ్యోతి : గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన విమాన ప్రమాద సంఘటన తన హృదయాన్ని కలిచి వేసిందని టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతు విమాన ప్రమాద సంఘటనలో మృతిచెందిన వారందరికీ ఆభగ వంతుడు ఆత్మ శాంతి కలిగించాలని, మృతి చెందిన వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. దేశంలోనే ప్రథమంగా ఇలాంటి విమానప్రమాద సంఘటన జరగడం చాలాఘోరమని, అణ్యం, పుణ్యంఎరుగని 230 మంది ప్రయాణికులతో పాటు, ఇద్దరు పైలెట్లు, 10 మంది విమాన సిబ్బంది, మెడికల్ కాలేజీపై కూలడంతో అక్కడ మృతిచెందిన మెడికోలు వీరందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విమాన ప్రమాద సంఘటనలో గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి మృత్యుంజయునిగా బయటికి రావడం చాలాసంతోషకరమని అతనికి సరైన వైద్య పరీక్షలు చేయించి ప్రభుత్వం ఆదుకోవాలని,ప్రమాదసంఘటనలు మృతి చెందిన వారి కుటుంబాలకు భారత సమాజం మొత్తం అండగా నిలబడి, వారందరికీ మనం ఉన్నాం అనే ధైర్యాన్ని కలిగించాలని,ఇలాంటి సంఘటనలు మరొక్కసారి జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని సతీష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

### గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్‌గా

## పదవీ బాధ్యతలు చేపట్టిన చాహాత్ బాజ్ పేయి

కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది



వరంగల్ సిటీ, జూన్ 13 (ప్రజాజ్యోతి) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా చాహాత్ బాజ్ పయ్ శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్‌లో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసులపై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడంతో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం, భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య, చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీపి %జి%ఎస్ అనుసంధానం తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్, పిఆర్ఓ ఆయుబ్ అలీ, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, ఈఈలు, డిఈలు, ఆర్ఓలు, ఆర్ఐలు తదితరులు ఉన్నారు.

## 39వ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





వరంగల్ సిటీ,జూన్ 13(ప్రజాజ్యోతి) : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 39వ డివిజన్ లోని శాఖరాసికుంట, విద్యానగర్లో సిసి రోడ్డు పనులకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ అండర్ రైల్వే గేట్ ప్రాంతం మురికి కాలువలతో కూడి భారీ వర్షాలు కురిసినప్పుడు ముంపునకు గురవుతుందని, దానికి శాశ్వత పరిష్కారానికి మంత్రివర్యులు కొండా సురేఖ అన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఈ సందర్భంగా తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కతేరాశాల వేణు గోపాల్, బాసాని శ్రీనివాస్, ముత్యాల విజయ్, కాంగ్రెస్ లీగల్ సెల్ చెర్మెన్ శామంతుల శ్రీనివాస్, రావుల విజయ రాంచందర్, రాధిక, కవిత, మెడిది రజిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం-మా మంత్రి సీతక్క



కొత్తగూడ జూన్ 13 ప్రజాజ్యోతి : విద్య, వైద్యం, ఆరోగ్యం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ప్రతి మహిళ స్వయం సహాయక మహిళా పొదుపు సంఘంలలో సభ్యురాలుగా చేరాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం, అంగన్వాడీ పిల్లలకు అక్షర అభ్యాసం, గోవిందాపురం గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ తదితర కార్యక్రమాల నిమిత్తం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం తమ బాధ్యత అన్నారు.

గత 10 సంవత్సరాలలో పేదవారికి ఇండ్లు నిర్మించే పథకం ఎవరు ప్రవేశపెట్టలేదని ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టింది ఇందిరమ్మ పథకం అని మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతు న్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్వయం సహాయక మహిళా బృందాలలో సభ్యురాలుగా ఉన్నవారికి వడ్డీ లేని రుణాల ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళలు స్వయం సహాయక బృందాలలో చేరి ఆర్థిక అభివృద్ధి చెందాలని కుటుంబానికి చేయూతగా ఉండాలని కోరారు. ఇప్పటికే మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామ ఐక్య సంఘాలకు మహిళ పొదుపు సంఘాలకు బస్సు రుణాలు, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, మంజూరు, వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. స్కూల్ యూనిఫార్మ్ స్టిచ్చింగ్ కోసం మహిళల సంఘాలకు జతకు 75 రూపాయల చొప్పున అందించి అటు వారి ఆర్థిక అభివృద్ధి ఇటు పిల్లలకు చదువుతను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు నిర్మాణం ఉండగా ఏజెన్సీ ప్రాంతమైన మన జిల్లాకు మరిన్ని కలిపి రావడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు పొందాలని ఆమె కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, ఆరోగ్యం, కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే ప్రతి అంగన్వాడి కేంద్రానికి పౌష్టిక ఆహారం అందిస్తూ ఎగ్గ బిర్యానీ నూతన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు కాస్మోటిక్ చార్జీలు అత్యధిక శాతం పెంచిన ప్రభుత్వం మనదే అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజ్ , పాకాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాల కొత్తగూడం గంగారం వరకు సాగు నీరును ఇవ్వడం కోసం ప్రత్యేక కార్యచరణ చురుకుగా కొనసాగుతుందని తెలిపారు. అంతకుముందు మండలంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గోవిందాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. బోయ రజిత- శ్రీను, దంపతుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ప్రత్యేక అధికారి సురేష్, గంగారం కొత్తగూడా మండలాల తహసిల్దారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు సిబ్బంది ఉన్నారు.

## యోగతో మానసిక ప్రశాంతత



రాయపర్తి, జూన్13, ప్రజా జ్యోతి : యోగాతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, ఒత్తిడి దూరం చేయవచ్చని ఆయుష్ డాక్టర్ కొండూరి రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యువతకు యోగపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ తోనే నిద్ర లేమి, మానసిక ఒత్తిడి దూరం చేయవచ్చని తెలిపారు. మానసిక, శారీరక ప్రశాంతతకు యోగాసనాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ కల్పన, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మదర్సాకు 10 క్వింటాళ్ల బియ్యం అందించిన కేకే బ్రదర్స్



మరిపెడ, జూన్ 13 (ప్రజాజ్యోతి) : మరిపెడ మున్సిపల్ శివారులో ఉన్నమదర్సా అరబియా ఇమ్దాదుల్ బాలుర పాఠశాలకు కేకే కన్స్ట్రక్షన్ అధినేతలు కేకే బ్రదర్స్ డాక్టర్ ఖలీల్,డాక్టర్ ఖాదర్ లు తమ తల్లి గారైన స్వర్గీయ గౌసియా బేగం పేరుమీద10 క్వింటాల్స్ బియ్యం శుక్రవారం డొనేట్ చేశారు.మదర్సా అరబియా ఇమ్దాదుల్ బాలుర పాఠశాల మదర్స నజీమ్ మౌలానాబదియుజ్జమా నోమాని మాట్లాడుతూ ఈ మదర్సాకు కేకే బ్రదర్స్ 10కింటోళ్ల బియ్యం అందించడం అభినందించే విషయమని అని అన్నారు. కేకే బ్రదర్స్‌లో ఒకరైన డాక్టర్ ఖలీల్ మాట్లాడుతూ..మదర్సాలో పేద,బీద,అనాథ పిల్లలు చదువుతూ విద్యార్థులు ఉర్దూ తో పాటు తెలుగు, ఇంగ్లీషులో విద్య నేర్చుకుంటున్న మదర్స విద్యార్థులకు మా వంతు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



దామెర, జూన్ 13 (ప్రజాజ్యోతి) : హనుమకొండ జిల్లా దామెర మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం కోగిల్వాయి ప్రాథమిక పాఠశాలలో 21 మంది 1 వ తరగతిలోకి నూతనంగా చేరినారు, వారికి తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ సమక్షంలో చిన్నారులకు వేదమంత్రాల ద్వారా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గ్రామ కార్యదర్శి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా 'సయ్యద్ వలి' ఎన్నిక



ఆత్మకూరు, జూన్ 13 (ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా యూనియన్ లో కార్యవర్గ సభ్యులుగా ఆత్మకూరు మండలానికి చెందిన రిపోర్టర్ 'సయ్యద్ వలి' ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభలో జిల్లా యూనియన్ లో కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ వలి ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి

- మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ
- మరిపెడ ఓసీ అంగన్వాడీ సెంటర్‌లో
- అమ్మ మాట.. అంగన్వాడీ బాట



మరిపెడ,జూన్13(ప్రజాజ్యోతి) : ఐదేండ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సిడిపిఓ ఎల్లమ్మ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసి అంగన్వాడీ సెంటర్ లో అమ్మ మాట..అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని కాలనీల్లో ర్యాలీ నిర్వహించి గర్భిణీలకు ఆహ్వానం పలికారు. అనంతరం అంగన్వాడీ టీచర్ ముదిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిడిపిఓ ఎల్లమ్మ మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు, మూడేండ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు వారితో అక్షరాలను సులభంగా గుర్తుపట్టేలా విద్యను ఆట పాటలతో నేర్పించనున్నట్లు తెలిపారు. చిన్నారులు రక్తహీనత, పౌష్టికాహారం లోపం అధిగమించేందుకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే బాలామృతంలో అనేక పోషక విలువలు ఉన్నాయన్నారు. పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ఫ్రీ స్కూల్ గురించి చిన్నారుల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి,అంగన్వాడీ టీచర్ పుష్ప,ఆయా ఉప్పలమ్మ, గర్భిణులు,బాలింతలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు

–సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఎంఈఓ సైదా నాయక్

హుజూర్ నగర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)
ప్రైవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు అని హుజూర్ నగర్ ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీపీ ఎస్ ముత్యాలమ్మ వీధి



స్కూల్ నందు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన భోజన సౌకర్యం మౌలిక సదుపాయాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రామతారక టీచర్స్ కళావతి షర్మిల స్వర్ణలత సి ఆర్ పి బ్రహ్మం అంగన్వాడీ టీచర్స్ ఇట్టిమల్ల రేణుక ఆకుల రజని మీసాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలి

వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలి

కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి):
వయోవృద్ధులు నిరాధారణకు గురికాకుండా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ సంఘం కోదాడ అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు లు అన్నారు. శుక్రవారం ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం జూన్ 15 ఆదివారం కావడంతో ముందుగానే పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం వృద్ధులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఇటీవల కాలంలో వయో వృద్ధుల పై వేధింపులు, దాడులు అధికమవుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల,బంధువుల నిరాదరణకు గురై వయో వృద్ధులు రోడ్ల పాలవుతున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు వయోవృద్ధుల సమస్యలపై స్పందించి నిరాదరణకు గురి చేస్తున్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వయోవృద్ధులకు ఆశ్రయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు.రాంబాబు, కోదాడ అధ్యక్షులు గడ్డం నర్సయ్య, విద్యాసాగర్ రావు,పోట్ట జగన్ మోహన్ రావు, వేనేపల్లి శ్రీనివాసరావు, రఘువర ప్రసాద్, కృష్ణమూర్తి, కోటయ్య, సాంబులు, భిక్షం, రంగారావు, బాలేమియా, రమేష్, సత్యనారాయణ, జాన్ షరీఫ్, నరసింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద మృతులకు నివాళులు

కోదాడ టౌన్,జూన్ 13 (ప్రజా జ్యోతి):
గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ)



ఏజెంట్ల సమైక్య అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు సహా ఎంతో భవిష్యత్ ఉన్న వైద్య విద్యార్థులు మరణించడం బాధాకరమని రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సొందిమియా, ఏడియం సంజీవయ్య, ఏబీఎమ్ రాము, పోతుగంటి వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం, అహమ్మద్ అలీ, వీరారెడ్డి, రాజశేఖర్, అమర్ సింగ్, విజయ శంకర్, కన్నయ్య, సైదా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణ పై అవగాహన శిబిరం

గరిడేపల్లి,జూన్ 13(ప్రజా జ్యోతి):
క్షయ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పీహెచ్ సీ వైద్యాధికారి వి. నరేష్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లచ్యతండా గ్రామంలో క్షయ నివారణ పై అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,ఆకలి మందగించడం,బరువు తగ్గిపోవడం,రాత్రిపూట జ్వరం రావడం,దగ్గినప్పుడు రక్తం పడడం ఇటువంటి లక్షణాలు ఉన్నవారు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తప్పకుండా తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తించి ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధి తగ్గిపోతుందని లేకపోతే ప్రాణాంతకం అవుతుందని అన్నారు. లక్షణాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వీరికి ఉచితంగా ఆరు నెలల పాటు మందులు ఇచ్చి పోషకాహార కిట్టును కూడా అందజేస్తామన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.డెంగ్యూ, మలేరియా,చికెన్ గునియా, మెదడువాపు,పైలేరియా వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు.ఫ్రైడే డ్రైడే పాటించి ఇంటి చుట్టుపక్కల మురికి నీటి ఆవాసాలు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్,ఎంఎల్ హెచ్ పి అశోక్, ఎల్ టి ఉపేందర్,పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఏఎన్ఎం సైదమ్మ,ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

ఘనంగా బడిబాట కార్యక్రమం

చిట్యాల జూన్ 13(ప్రజా జ్యోతి):





చిట్యాల మండలంలోని వట్టిమర్తి, గుండ్రాంపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టిమర్తి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత,గుండ్రంపల్లిలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం హేమలత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంతో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అంగన్వాడి కేంద్రాల్లో లభిస్తుంది అన్నారు.గ్రామంలోని మూడు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రంలో చేరి మంచి పౌష్టికాహారం తీసుకుని మంచి విద్యని అభ్యసించాలని అన్నారు.కొత్త మెనూలో భాగంగా ఈరోజు ఎగ్ బిర్యానీ వండి చిన్నారులకు గర్భిణీ బాలింతలకు వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ పరమేష్, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం జానకి, ఉపాధ్యాయులు సరస్వతి, అంగన్వాడీ టీచర్స్ ఇందిరా,అరుణ,పి లక్ష్మమ్మ,బి జంగమ్మ,బి ఇందిర,డి కళమ్మ, ఆయాలు కృష్ణమ్మ,కవిత గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనరసమ్మ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు.ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫార్మ్, క్రీడలు విభిన్న సంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సహిస్తున్నామని అన్ని రకాల ప్రవేశ పరీక్షలకు



తర్ఫీదు ఇస్తున్నామని, తెలిపారు.ఎలాంటి ఫీజులు లేకుండా నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు గట్టు మాధవి, బండారు భవాని,జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్,మాలోత్ కృష్ణ,శిలోజు రమాదేవి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండల మహిళా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

నూతన అధ్యక్షురాలుగా గుండగాని జమున

తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):
మహిళ స్వయం సహాయక సంఘాలకు నూతన



మండల సమాఖ్య సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కొత్త బైల ప్రకారం రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సమాఖ్య సంఘం కార్యాలయంలో ప్రస్తుత అధ్యక్షురాలు నాగమ్మ కార్యదర్శి పార్వతమ్మ అధ్యక్షతన సమైక్య పదాధికారులు ఎన్నికలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న 27 స్వయం సహాయక సంఘాలకు గాను 19 గ్రామ సంఘాల నుండి అధ్యక్షులు హాజరు అయ్యారు.ఆసక్తి ఉన్న



మహిళలకు సమావేశం నిర్వహించి, ఏకగ్రీవంగా ఎన్నికకు మద్దతు తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలుగా తూర్పు గూడెం గ్రామానికి చెందిన గుండగాని జమున, ప్రధాన కార్యదర్శిగా అన్నారం గ్రామానికి చెందిన మమత, కోశాధికారిగా సంగెం గ్రామానికి చెందిన మల్లికలు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవి కాలం 2 సంవత్సరాలు కొనసాగనున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కొమ్ము రాంబాబు,సిసి రామయ్య ,స్వయం సహాయక మహిళలు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు, జూన్ 13(ప్రజాజ్యోతి):
భూ భారతి చట్టం–2025 లో రెవిన్యూ సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం , నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని రేగులగడ్డ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ,నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,లు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం –2025 తీసుకొచ్చిందని తెలిపారు. అదేవిధంగా చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు.రేగులగడ్డ గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 125 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ 17, పెండింగ్ మ్యుటేషన్– 0, డిఎస్ పెండింగ్ –0,విస్తీర్ణం సవరణ 16,భూమి స్వభావం 0 ,ఆధార్ చేంజ్ 2,పివోబి రిమూవల్ – 1,అసైన్ మెంట్ –18,



,ఇనాం– 0,ఫౌతి 5,ఇతర దరఖాస్తులు –66లు అందాయి.ఈకార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశివమరయ్య, కోండాశ్రీనివాస్ రెడ్డి,జంగిలి రామయ్య,నిడమనూరు డిటి మల్లికార్జున్,ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్ ,బి.ఆంజనేయులు,సిహెచ్ జనార్థన్, అనిల్,రెవిన్యూ సిబ్బంది, రైతులు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో సహజ కాన్పులు అయ్యేలా చూడాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్

తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):
ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులు సహజ కాన్పు



అయ్యేలా చూడాలని, ఇందుకు వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సీజన్లో కీటక జనిత వ్యాధులు, కలుషిత నీరు, ఆహారం ద్వారా వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోద వ్యాధి, మెదడు వాపు గురించి, కలుషిత ఆహారం ద్వారా వచ్చే టైఫాయిడ్, కామెర్లు, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా గురించి అవగాహన కల్పించడం ద్వారా అరికట్టవచ్చునని తెలిపారు. గర్భిణీలకు క్రమ తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించాలని, సహజ కాన్పులు అయ్యే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేశ్ నాయక్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత, ఎంఎల్హెచ్పీలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుపై రీల్స్ చేస్తే తాటతీస్తాం

పట్టణ సీఐ హెచ్చరిక
పలువురు యువకులకు కౌన్సిలింగ్

కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి):
హద్దు మీరి ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా హైవే మీద స్టంట్ లు రిల్స్ చేస్తే తాట తీస్తామని పట్టణ సీఐ శివ శంకర్



నాయక్ హెచ్చరించారు. గురువారం స్టంటు రీల్స్ చేస్తున్న కొంతమంది యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనదారులను ప్రజలను భయపెట్టేలా స్టంట్ లతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్న అన్నారు మరోసారి ఇటువంటివి ఘటనలు పునరావృతమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నడిగూడెంలో ఉపాధి పనులపై సమీక్ష

నడిగూడెం , జూన్ 13, ప్రజా జ్యోతి:
ఉపాధి పనులను నాణ్యతతో చేపట్టాలని ఎంపీడీవో హరిసింగ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో



కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అత్యవసరమైన పనులు వెంటనే చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈసి శ్రీనివాస్, టీఎ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

వలిగొండ, జూన్13(ప్రజాజ్యోతి న్యూస్):
రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలోని అక్కంపేళ్ళి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని



గుంటూరుకు చెందిన అనిల్ (35) అను వ్యక్తి వృత్తి రీత్యా ఔటర్ రింగ్ రోడ్డులో టోల్ గేటు వద్ద విధుల నిర్వర్తిస్తూ రామన్నపేట మండలంలోని పల్లివాడ బంధువుల ఇంటికి తన మోటారు సైకిల్ పై వస్తుండగా రోడ్డుపై ఉన్న గుంతలో పడి మోటారు సైకిల్ అదుపుతప్పి అనిల్ కిందపడిపోయారు. వెనుకనుండి వస్తున్న లారీ అనిల్ కాలుపై నుండి వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని వెంటనే వైద్యం నిమిత్తం 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## స్వయం సహాయక బృందాలకు చెక్కులు పంపిణి

మున్సిపల్ కమీషనర్ నల్గొండ

నల్గొండ జూన్ 13 (ప్రజా జ్యోతి):
100 రోజుల ప్రణాళికలో భాగంగా నల్గొండ మున్సిపాలిటీ లో, సి డి ఎం ఏ ఆఫీస్ నుండి డిప్యూటీ డైరెక్టర్ మరియు నల్గొండ కమీషనర్



అద్వర్యం లో స్వయం సహాయక బృందాలకు చెక్కులు పంపిణి చేయడం జరిగింది.అదే విధంగా పట్టణం లోని వివిధ ప్రాంతాల్లో వరద కాల్వల శుభ్రత ని పర్యవేక్షించడం మరియు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణం లో జరుగుతున్న కార్యక్రమాలని చూసి డిప్యూటీ డైరెక్టర్ వి. సాయినాథ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల పదాధికారుల శిక్షణ కార్యక్రమం

నాంపల్లి, జూన్ ,13(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం నూతన గ్రామ సంఘాల పదాధికారుల శిక్షణ కార్యక్రమం



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా డిఆర్డిఓ వై. శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ సంఘం సమావేశాలలో హాజరు శాతం పెంచడం, పుస్తక నిర్వహణ, స్త్రీ నిధి రికవరీలో చేయవలసిన ఆవశ్యకత మరియు రాబోయే కాలంలో చేయవలసిన కార్యచరణ ప్రణాళిక పలు అంశాలపై శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఎన్ఆర్ఈజీఎస్ నుండి అందిస్తున్న ఇంకుడు గుంతలు, బహిరంగ మల విసర్జన, చెట్ల పెంపకం,గేదెల షెడ్స్ నిర్మాణం వంటి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎంపీడీవో శర్మ, డిపిఎం అరుణ్ కుమార్, ఏపీఓ వెంకట్ , ఏపిఎం వినోద్ కుమార్, సిసి లు , సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనంతో కదిలిన మున్సిపల్

– మెయిన్ రోడ్ వర్షపు నీరు డ్రైనేజ్ మరమ్మత్తులను సమీక్షిస్తున్న ఆగ్రో చైర్మన్ కాసుల




**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 13.** ప్రజాజ్యోతి కథనంతో రంగంలోకి దిగిన బాన్సువాడ మున్సిపల్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇంద్రమ్మ రివ్యూ మీటింగ్ లో డ్రైనేజ్ సమస్య గురించి క్లుప్తంగా వివరించగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ దృష్టికి ప్రజా జ్యోతి ఎఫెక్ట్ కథనంతో కదిలిన మున్సిపాల్ గత కొన్ని సంవత్సరాల నుండి డ్రైనేజీ సమస్యతో 500 మీటర్ల పొడవున చిన్నపాటి వర్షానికి ఫుట్ పాత్ నుండి వర్షపు నీరు రావడంతో షాపు యజమానులకు తీవ్ర ఇబ్బందిగా మారింది ఎన్నిసార్లు మున్సిపల్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న నాథుడేలేరు ప్రజా జ్యోతి కథనంతో వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కాసుల బాలరాజ్ చొరవతో కదిలీన మున్సిపల్ యంత్రాంగం.

# మహిళా సంఘ సభ్యులకు అక్షరాభ్యాసం



**నాగిరెడ్డి పేట్,జూన్13(ప్రజాజ్యోతి):** ఉల్లాస్ పథకంలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల్లో నిరక్షరాస్యులు గా ఉన్న మహిళ సభ్యులకు శుక్రవారం అమ్మకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ ప్రభాకర్ చారీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారు,కొన్ని అనివార్య కారణాల వలన చదవలేని మహిళలకు ఈ ఉల్లాస్ పథకం చాలా ఉపయోగపడుతుందని మహిళలు అందరూ చదువుకొని వ్యాపార అవకాశాలు అందుకోవాలని సూచించారు. ఏపిఎం జగదీష్ మాట్లాడుతూ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా.... ఉల్లాస్ కార్యక్రమం అమలు చేస్తున్నారని,సమాజంలో 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు,మహిళా సంఘాల్లో ఉన్న వారిని నాగిరెడ్డి పేట్ మండలంలో.. 1877 మందిని గుర్తించి వారిలో 10 నుండి 15 మందికి ఒకరు చొప్పున వాలంటీర్ ను నియమించి వారి ద్వారా చదువు చెప్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే... వివిధ కారణాల వలన 6వ తరగతి లో చదువు మానేసిన వారికి విద్యాశాఖ వారి సహకారంతో ఓపెన్ 10వ తరగతి పరీక్షలు మరియు ఓపెన్ ఇంటర్ రాయించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానో పాధ్యాయులు శ్రీమతి మాణిక్యమ్మ, సీసీ లు నారాయణ,దత్తు అకౌంటెంట్ రాజు మరియు గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి పలహారములు ప్రసాదముల వేలం పాట నిర్వహణ

– వేలం పాట పొందిన పటేండ్ల భాస్కర్ రెడ్డి





**రామారెడ్డి జూన్ 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి, రామారెడ్డి, మండల కేంద్రంలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానంలో శుక్రవారం దేవస్థానం యొక్క ఫలహారంలు, ప్రసాదములు ఉదయం 11 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలపురాలు నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించినైనది. ఈ యొక్క వేలం నందు ఆరుగురు డిపాజిట్లు వేలంపాడగా, హెచ్చుపాటదారుగా పటేండ్ల భాస్కర్ రెడ్డి, తండ్రి సంజీవరెడ్డి రామారెడ్డి వాస్తవ్యులు ఒక సంవత్సరమునకు గాను 6,99,000/-వేలకు వేలం పాట దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలపురాలు, ఆలయ ఈవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ , ఆలయ సహాయకులు నాగరాజు,భరత్, డిపాజిట్ దారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు అన్యాయం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 13:** కామారెడ్డి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సురేందర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి వచ్చే నెల 15 వరకు అన్ని మండలాల కమిటీలు నియమించాలని, ఆ తర్వాత జిల్లా కమిటీ నియమించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 40 మంది ఎమ్మెల్యేలు అత్యధికంగా గిరిజనుల ఓట్లతో గెలిచారన్నారు. అలాంటిది మంత్రివర్గంలో గిరిజనులకు మాత్రం అవకాశం కల్పించకపోవడం అన్యాయమన్నారు. తమపై ఇంత వివక్ష ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. కేవలం డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. పదవులు రాని బడా బాబుల ఇంటికి వెళ్లి బుజ్జగిస్తారని, తమకు మాత్రం పదవుల అవకాశం ఇవ్వకపోవడం సరికాదన్నారు. రాబోయే రోజుల్లో గిరిజన వర్గానికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలని, తమ కార్పోరేషన్ మాత్రమే కాకుండా ఇతర కార్పోరేషన్ లో కూడా అవకాశం కల్పించాలని కోరారు. అలాగే గిరిజన బిడ్డ సింగర్ మంగ్లీ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా పోలీసులు ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. ఆ వేడుకల్లో డ్రగ్స్, విదేశీ మద్యం లేకున్నా ఆమెను ఇబ్బందులకు గురిచేసి గిరిజన బిడ్డను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 50 శాతం గిరిజనులకు పోడు పట్టాలు వచ్చాయని, ఈ ప్రభుత్వ హయాంలో అందరికి పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్, జిల్లా నాయకులు రెడ్డి నాయక్, సదర్ నాయజ్, ఆనంద్ నాయక్, సర్వన్ నాయక్, రాంచంద్రం నాయక్, శంకర్ నాయక్, ప్రవీణ్ నాయక్, పండిత్ నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం



**ధర్పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో మాదకద్రవ్యాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రామకృష్ణ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలపై ఆకర్షితులు కాకుండా ఉండాలని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాల బారిన పడకుండా యువత ఉన్నత విద్యలను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలను ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు, వాటి దుష్ప్రభావాలు ప్రజలకు ఆయన వివరించారు. మాదకద్రవ్యాల నిరోధించడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన అన్నారు.

# శ్రీ లక్ష్మీ గణపతి 16 వ వార్షికోత్సవం



**కామారెడ్డి ఫోటోగ్రాఫర్ జూన్ 13 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మహిమాన్వితమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న, కొలిచిన వారికి కొంగుబంగారం లా భక్తుల పాలిటి రక్షణ కవచంలా స్వామివారిని కొలిచిన వారికి అష్టైశ్వర్యాలు కలిగించే శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా, ఆలయ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# మాజీ ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13.** ఇటీవల బిఆర్ఎస్ భవన్ వద్ద తీవ్ర అస్వస్థతకు గురైన మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ని శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పరమర్శించిన బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మినారాయణ, మాసుల లక్ష్మినారాయణ, సంగి మోహన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లద్దూరి కృష్ణ యాదవ్, పట్టణ యువత అధ్యక్షుడు చెలిమెల భానుప్రసాద్ తదితరులు పరమర్శించారు.

# నందిపేట్ నూతన తహసీల్దార్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం



**నందిపేట్. ప్రజాజ్యోతి జూన్ 13.** నందిపేట్ మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సంతోష్‌ను శుక్రవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ప్రభుత్వ పతకాలు ప్రజలకు సమయానుకూలంగా చేర్చడంలో తహసీల్దార్ పాత్ర అత్యంత కీలకమని, నూతన తహసీల్దార్ తన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహించి అందరికీ ఆదర్శంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మాహిపాల్, బజార్ కొత్తూరు మాజీ ఉపసర్పంచ్ ముత్యం, నాయకులు సయ్యద్ జమీల్, ఇసుబ్, లక్ష్మీ నారాయణ, గుండప్పశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

– సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సోప్పరి వినోద్



**నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి న్యూస్** ఈరోజు జక్రాన్ పల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లింగన్న నిజామాబాద్ రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి వినోద్ మాట్లాడుతూ మి భవిష్యత్తు మీ చేతిలో ఉంది అని అన్నారు. మీరు చక్కగా చదువుకొని మన గ్రామానికి జిల్లాకే కాకుండా రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ రోజుల్లో చాలామంది మత్తు పదార్థాలకు బానిసై స్కూల్స్ కి వెళ్లలేకపోతున్నారు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడి చెడిపోతున్నారు అని అన్నారు. మిమ్ములను నమ్ముకుని మీ తల్లిదండ్రులు ఉన్నారు వాళ్లకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు మైనార్టీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేట్ నట్ట తిరుపతి యువ నాయకుడు ఆకాష్ మాడవేరి శంకర్ మరియు స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్









**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13.** శుక్రవారం పాల్వంచ మండలం పరిధి పేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఒక చక్కని వేదిక భూభారతి ఆర్ఓఆర్ చట్టం అని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు పెట్టుకొంటె ప్రభుత్వ అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి తమ సమస్యలను తీరుస్తారనే నమ్మకంతో రెవెన్యూ సదస్సులలో రైతులు భూ సంబంధ సమస్యలపై దరఖాస్తులు పెట్టుకుంటున్నారని. వారు పెట్టుకునే ప్రతీ ఒక ప్రతి అర్జీని మరియు ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి భూమికి సంబంధించిన త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ హిమబిందు మరియు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మొక్కలకు నీరు పోశారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందజేస్తాం

– పాఠశాల ఆవరణలో మౌలిక సదుపాయాల కల్పనకి కృషి చేస్తా
– ప్రభుత్వ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమం పెట్టడం సంతోషం
– తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ముందుకు రావాలి
– కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 13.** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందజేస్తామని ఇందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అధికారులు అందరూ కలిసి విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామని అన్నారు. పాఠశాల ఆవరణలో మౌలిక సదుపాయాలు అయిన త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల విషయంలో సౌకర్యాల కల్పనకి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమం పెట్టడం సంతోషం అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ముందుకు రావాలి విజ్ఞప్తి చేశారు.

# వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ఎన్వి హనుమంత్ రెడ్డి ఘన సన్మానం





**నిజామాబాదు రూరల్ అర్ సి ప్రజాజ్యోతి న్యూస్** నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.వి హనుమంత్ రెడ్డి ఈనెల 7న న్యూఢిల్లీలో జరిగిన వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలో వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి గెలుపొంది జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆర్మూర్ మండలంలోని కాంతి హై స్కూల్ పెర్కిట్ లో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమంనిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్ వి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనందుకు ఆనందంగా ఉంది, నాకు మొదటగా సహాయ సహకారాలు అందించినటువంటి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులకు మరియు రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మన భారత దేశంలో వాలీబాల్ క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ వి హనుమంత్ రెడ్డి వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంతానికి గర్వకారణం అన్నారు. రోటరీ ద్వారా సేవలందిస్తూనే క్రీడరంగంలో కూడా రాణించడం గర్వించదగ్గ విషయం అన్నారు. సభాధ్యక్షులు కాంతి గంగారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి మల్లేష్ గౌడ్, కార్యనిర్వాక కార్యదర్శి పవన్ కుమార్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జై డి రాజ్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, కాంతి హై స్కూల్ డైరెక్టర్ శశాంక్,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సంఘ సభ్యులు సురేష్, మధు, భూపతి, శ్రీనివాస్, ఆనంద్, యాదగిరి, రాజేష్, నవీన్, బాలు, అనిల్, సాయిలు, గంగాధర్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఎన్వి హనుమంత్ రెడ్డి గారికి ఘన సన్మానం.

# భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరమవుతాయి

– మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మనోహరాబాద్, జూన్ 13 ( ప్రజా జ్యోతి)** నిన్నటి వరకు 216 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించగా 13693 దరఖాస్తుల స్వీకరణ గురువారం, మనోరాబాద్ మండలం రంగాయిపల్లి తూప్రాన్ మండలం రా వెల్లి లో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరు ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు పహానిలతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. కలెక్టర్ వెంట తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, మనోరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తూప్రాన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**కొల్చారం (ప్రజాజ్యోతి) 13 జూన్ :** భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం కుల్చారం మండలం ఎనుగండ్ల గ్రామంలో చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ చారి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో ఉన్నత విలువ

– ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



**రాయపోల్ జూన్ 13 ప్రజా జ్యోతి** పేద ధనిక తేడా లేకుండా సమాజంలో ఉన్నత విలువ గౌరవం విద్య ద్వారానే సాధ్యమవుతుందని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం, కృష్ణసాగర్ గ్రామాలలో ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కోసం డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. కొరివి వినయ కళ, డా. ఆర్. సుహాసిని లతో కలిసి గోడపత్రిక ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేదరికం అసమానతలు తొలగిపోవడానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గురుకులాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని సామాజికంగా, ఆర్థికంగా, ఎదగడానికి ఉపయోగించుకోవాలని కోరారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా దక్కుతాయని పేర్కొన్నారు. యువత అనేక చెడు వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును వృధా చేసుకుంటున్నారని, వాటన్నింటి నిర్మూలనకు విద్యనే సరైన ఔషధమని పేర్కొన్నారు. విద్య ద్వారా మంచి చెడుల విచక్షణ తెలుస్తుందని తద్వారా సమాజంలో జీవించడానికి అవసరమైన మౌలిక విషయాలను అవగాహన చేసుకోవడానికి తోడ్పడుతుందన్నారు. సమాజ మార్పుకు నాంది పలికిన బుద్ధుడు, పూలే, అంబేద్కర్ లు విద్య ద్వారా మాత్రమే ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అడ్మిషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నె గణేష్, గౌరిగారి పర్ష రాములు, మహమ్మద్ సాజీద్, తుడుం ఇంద్రకరణ్, రాంపల్లి సతీష్, తుడుం ప్రశాంత్, నవీన్, యాదగిరి, కనకయ్య, అజయ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# విద్య అనే జ్ఞానంతోనే సమసమాజం నిర్మాణం

– ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



**గజ్వేల్ జూన్ 13 ప్రజాజ్యోతి** విద్య అనే జ్ఞానంతోనే సమాజంలోని అసమానతలు తొలగించి సమ సమాజాన్ని నిర్మించవచ్చని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కోసం డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. కొరివి వినయ కళ, డా. ఆర్. సుహాసిని లతో కలిసి గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించాలంటే విద్య అనే జ్ఞానం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం గురుకులాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని సామాజికంగా, ఆర్థికంగా, ఎదగడానికి ఉపయోగించుకోవాలన్నారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా దక్కుతాయని పేర్కొన్నారు. యువత సమయాన్ని వృధా చేసుకుని భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు. విద్య ద్వారా మంచి చెడుల విచక్షణ తెలుస్తుందని తద్వారా సమాజంలో జీవించడానికి అవసరమైన మౌలిక విషయాలను అవగాహన చేసుకోవడానికి తోడ్పడుతుందన్నారు. సమాజ మార్పుకు నాంది పలికిన బుద్ధుడు, పూలే, అంబేద్కర్ లు విద్య ద్వారా మాత్రమే ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ అనురాధ, ఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, జర్నలిస్ట్ మన్నె గణేష్, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం




**మనోహరాబాద్, జూన్ 13 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ గ్రామంలో రైతు ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమం శుక్రవారం, నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ నుంచి సీనియర్ శాస్త్రవేత్త కే శ్రీనివాస్, శాస్త్రవేత్త వినయ్, అధికారులు విజయలక్ష్మి, రఘునాథ్, ఏఈఓ సచిన్, రైతులు పాల్గొన్నారు. ముందుగా శాస్త్రవేత్తలు రైతులకు సమగ్ర వ్యవసాయం గురించి వివరించారు. దానితోపాటు సమగ్ర వ్యవసాయం యొక్క లాభాల గురించి మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు విశిష్టమైన విధానాల గురించి రైతులకు వివరించడం జరిగింది అదేవిధంగా శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పంటల గురించి యూరియా వాడకం గురించి పంటల మార్పిడి గురించి చెట్ల నాటడం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది, అదేవిధంగా రైతులు కూడా తమ సందేహాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడి వారు సాగు చేస్తున్న విధానం గురించి మరియు వారి అనుభవాల గురించి శాస్త్రవేత్తలకు అధికారులకు సూచనలు చేశారు.

# ధర్మ రక్షణ కోసం.. మహా యజ్ఞం..

– భక్తిశ్రద్ధలతో లక్ష జపం – వైభవంగా శివపార్వతుల కళ్యాణం

– వేదమంత్రాలతో ఆలయ పరిసరాలు – ఆహ్మదాబాద్ మృతులకు నివాళులు




**జహీరాబాద్, జూన్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం విశ్వంలోని సకలప్రాణి కోటికి మృత్యు భయం తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మృత్యు మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. శుక్రవారం ఉదయం 10:45 గోపూజ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, 11 గంటలకు మృత్యుంజయ మహా యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు "ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ఉర్వారుకమివ బంధనాన్ మృత్యుర్మోక్షీయ మామృతాత్" అనే మంత్రాన్ని లక్ష సార్లు జపించారు. 12:55 నిమిషాలకు భక్తులు, అర్చకులు మృత్యుంజయ మహా యజ్ఞాన్ని పూర్ణాహుతి, మహా మంగళ హారతి నిర్వ హించారు. ఆలయ పరిసరాలు అర్చకుల మంత్రోచ్ఛారణ నడుమ మృత్యుంజయ మహా యజ్ఞం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5:15 నిమిషాలకు శివపార్వతుల ఉత్సవ మూర్తులకు కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఉత్సవ కమిటీ సభ్యులు సమర్పించారు. శివపార్వతు లకు 21 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలతో స్వామివారికి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహంత్ డాక్టర్. సిద్ధేశ్వరానందగిరి మహరాజ్, హైదరాబాద్, జహీరాబాద్, నారాయణఖేడ్ కు చెందిన పలువురు భక్తులు యజ్ఞంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. గురువారం ఎయిర్ ఇండియా ప్రమాదంలో మృతి చెందిన మృతులకు భక్తులు, పీఠాధిపతులు నివాళు లర్పించారు.

# తరాలు మారిన తలరాత మారని రామాయంపేట

– గత అధికార నాయకుల నిర్లక్ష్యం

– అభివృద్ధికి నోచుకోని సౌకర్యాలు కరువైన పేట

– పట్టణం నడి మధ్యలో వర్షం పడితే మురుగు కాలువల ఊటలు దుర్గంధం వెదజల్లుతూ

– గత పది సంవత్సరాలుగా అధికారం ఉన్న వాగ్దానాలు సున్న

– చేద్దామన్న అడ్డువస్తున్న బాలారిష్టాలు – ఏమ్మెల్యే ప్రయత్నాలకు గత పాపాల అడ్డు

– స్థానిక నాయకుల పాపం రామాయంపేటకు శాపము




**రామాయంపేట (ప్రజా జ్యోతి) జూన్ 13 :** స్వతంత్రం వచ్చినప్పటి నుండి రామాయంపేట రాజకీయ ముఖచిత్రం ఢిల్లీ రాజకీయాలకు నాయకులకు సుపరిచితం అందుకే రామాయంపేట నియోజకవర్గంగా ఎన్నుకోబడి 102 గ్రామాల బ్లాక్ తాలుకాగా వెలుగొందిన రామాయంపేట రాజకీయాలకు అండగా మారిన అభివృద్ధికి ఎన్నడు కూడా నోచుకోకపోవడం విచారకరమని ప్రజలు అనుకుంటున్నారు నేటికీ చిన్న వర్షం కురిసిన పట్టణం మధ్యలో గాంధీ రోడ్డులో అండర్ గ్రౌండ్ మురుగు కాలువల నిర్మాణం ఇప్పటివరకు కూడా ఆధునికరణ లేకపోవడంతో వర్షం కురిసిన మురుగు కాలువల నీళ్లు రోడ్డుపైకి ఊటలుగా మురికిని వెదజల్లుతూ ఉండడం రోడంత దుర్గంధ మైన బురదతో వెదజల్లబడి మారటం పాదాచారులకు ద్విచక్ర వాహనదారులు ఎంతో ఇబ్బంది గురవుతున్న గత పది సంవత్సరాల్లో ఎన్నో నిధులు మంజూరైన ఇది పట్టించుకోకపోవడం కాక పట్టణంలోని ప్రతి వీధుల్లో కూడా సిసి రోడ్ లేక ఉన్న రోడ్లు గుంతలు గుంతలు గా మారిపోయి ఉండడం ఇబ్బందికరంగా మారిందని అధికారంలో ఉన్న మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు ఇప్పుడు చేస్తాం అప్పుడు చేస్తామంటూ కాలం గడిచిపోయిన రామాయంపేట ను అదో పాతాళానికి నెట్టడం జరిగిందని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు రోడ్డును ఆధునికరిస్తామని నిధులు మంజూరైన అప్పుడు సరియైన తీర్మానాలు చేయకపోవడం చేపట్టకపోవడం వల్ల ఇప్పుడు చేసే వారికి కూడా అడ్డంకిగా ఏర్పడింది మున్సిపాలిటీ నుండి గాంధీ విగ్రహం వరకు ఇళ్లను తొలగించే రోడ్డు వెడల్పు చేయడానికి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రయత్నించకపోవడం ఇప్పుడు చాలామంది వ్యతిరేకించడం రోడ్డు యధా విధంగా ఉండిపోవడం గత పాలకుల పాపమే అని ప్రజలు అంటున్నారు ఎలుకకుర్తి బైపాస్ రోడ్డుకు ముందు సమాచారం ప్రజాప్రతినిధులకు నాయకులకు ఉన్న అప్పుడు ప్రయత్నించకపోవడం ఏరియల్ సర్వే అయిపోయిన అనంతరం మళ్లీ ప్రజలను రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేసి ఏదో సాధించామని చెప్పుకోవడం సిగ్గుచేటని ప్రజలంటున్నారు ముందే వాటిని నివారించవలసి మాట్లాడవలసి ఉన్న గుమ్ముగా ఉండి నిర్ణయించబడ్డ తర్వాత ప్రయత్నించడం అవివేకం అని ప్రజలు అంటున్నారు డబుల్ బెడ్రూంలు నిర్మించి లబ్ధిదారులకు అందించిన దానికి బయటకు పోవడానికి రోడ్డు మార్గం కనీసం చీకట్లో వెలుతురు లైట్లు వేసే పనులను ఏమాత్రం ఆలోచించకుండా తాయిలాలు ఇచ్చాము తన్నుక చావండి అన్నట్టు ఏమాత్రం రోడ్డు మార్గం లైట్లు లేక ఇప్పటివరకు కూడా అక్కడ ఉన్న 400 మంది ప్రజలు కార్మికులు రోజువారి కూలీలు వాహనాలు లేని వారు కావడంతో వర్షాకాలంలో నీటి గుంతలు చీకట్లో ప్రయాణం పాములు ఇలా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని రావాల్సి వచ్చింది కానీ ఎమ్మెల్యే రోహిత్ రావు హనుమంతరావు వారి చొరవతో రోడ్డు పనులు మొదలైన ఇప్పటివరకు కొనసాగుతున్న పూర్తి కాకపోవడానికి గత పాలకుల పాపమే అని చెప్పవచ్చు ఇంకా ఇలా రామాయంపేట తలరాతలు మార్చలేని నాయకులు గత దశాబ్దాలుగా దోచుకున్నంత దోచుకుని దాచుకున్నంత దాచుకొని అభివృద్ధికి ఏమాత్రము చొరవ చూపించకపోవడం విచారకరం.

# నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మరెల్లి అనిల్



**కొల్చారం ప్రజా జ్యోతి జూన్ 13 :** రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పైతరల్లో నర్సాపూర్ నియోజకవర్గహౌ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సాకారంతో 10 మంది లబ్ధిదారులకుహౌఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను శుక్రవారంహౌ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమేన న్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మరెల్లి అనిల్, యాదవ్ రెడ్డి తో పాటు గ్రామా పంచాయతీ కార్యదర్శి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి భూమేష్, లక్ష్మీనారాయణ, చంద్రయ్య, శివకుమార్, వెంకటయ్య, సత్తయ్య, కొండయ్య ,ప్రభాకర్ ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు పైన ప్రత్యేక దృష్టి సాధించాలి

– పాఠశాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

– బడి బయట పిల్లలందరూ బడిలో చేరాలి

– విద్యారంగంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**కొల్చారం ప్రజాజ్యోతి 13 జూన్ :** మండలం లోని ఎనగండ్ల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉపయోగంలో ఉండాలని విద్యార్థుల నమోదు శాతం పెరగాలని పాఠశాల పరిశుభ్రత పాటిస్తూ మెరుగైన విద్యా ప్రమాణాలతో నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 13** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వెల్దుర్తి మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గహౌకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సాకారంతో అర్హులైన 71 మంది లబ్ధిదారులకుహౌఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇండ్ల మంజూరి పత్రాలనుహౌశుక్రవారం మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుసుల మల్లేష్, శేఖ గౌడ్, శంకర్ గౌడ్ కృష్ణ గౌడ్, జితయ్య గారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ డివి శ్రీనివాస రావు



**మెదక్ (ప్రజాజ్యోతి): జూన్ 13:** మెదక్ జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. నీలిమ ను నూతన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు శుక్రవారం కోర్టు కార్యాలయం నందు పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తులకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి అన్నారు.

# గిరిజన హక్కుల సాధనకై ఛలో ఖమ్మం....

- రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను విజయవంతం చేద్దాం..
- గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలి
- కేంద్రంలో గిరిజనులకు ఉన్న 7.5 % నుండి 14 శాతం రిజర్వేషన్ పెంచాలి
- సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవుగా ప్రకటించాలి
- ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్



**పరిగి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గం లోని కార్యాలయంలో శుక్రవారం ఛలో ఖమ్మం జూన్15 ఆదివారం జరిగే గిరిజన హక్కుల సాధనకై రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యాచరణ సభ యొక్క కరపత్రాలను ఎల్ హెచ్ పిఎస్.వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్, నేనావత హరి నాయక్ అధ్యక్షతన ఆవిష్క రించారు.రాష్ట్ర ప్రభుత్వంచేపట్టిన కులగణనలో లంబాడిల జనాభా సంఖ్యను ఇప్పటికైనా బహిర్గతం చెయ్యాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. గిరి జన రిజర్వేషన్ 10%ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం లోని షెడ్యూల్ 9లో చేర్చాలని, కేంద్రంలో గిరిజనులకు ఉన్న 7.5% నుండి 14 శాతం రిజర్వేషన్ పెంచాలి అని అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్ఛికంగా కాకుండా సాధారణ సెలవుగా ప్రకటించాలని అన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న లావని పోడు భూములను రాష్ట్ర ప్రభుత్వం పక్క పట్టలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ట్రెబ్యునల్ వెల్ఫేర్ జీవో 18 తేదీ 16/07/2024 ట్రెబ్యునల్ అద్వాయి జర్ కమిటీ ద్వారాఎజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలని, మైదాన ప్రాంతంలోప్రతి జిల్లాలో ఐటీడిఎను ఎర్పాటు చెయ్యాలన్నారు. నూతనగా ఏర్పాటైనా తండా గ్రామ పంచాయితీ లను రెవెన్యూ గ్రామ పంచాయితీ లుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. పెండింగ్ లో వున్న ట్రైకర్ నిధులను వెంటనే విడుదల చెయ్యాలని, నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. ఈ హక్కుల సాధనకై గిరిజన ప్రజలు మేధావులు, యువకులు, ఉద్యోగులు, నిరుద్యోగులు రాష్ట్రం నలుమూలలనుండి భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మహబూబ్ నగర్ జిల్లాఅధ్యక్షులు వద్దయ్య శివ నాయక్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి నేనావత్ హరి నాయక్, దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, కొర్ర బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్లో నే నాణ్యమైన విద్య - డీఈఓ రేణుకాదేవి



**దోమ జూన్ 13 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్ లో వికారాబాద్ జిల్లా డీఈఓ రేణుకాదేవి ఆధ్వర్యంలో బడిలో నూతనంగా చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించ దం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మరియు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, రానున్న రోజుల్లో ఏఐ టెక్నాలజీ ద్వారా డిజిటల్ తరగతులు జరుపబడును అని తెలియజేశారు. వీటన్నిటినీ గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రైమరీ విద్యను ఉన్నత విద్యను బలోపేతం చేయడానికి చాలా కృషిచేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ..

దోమ మండ లంలో అన్ని గ్రామాల ప్రజలు తమ పిల్లలను ఎవరూ కూడా ప్రైవేట్ పాఠశాలలకు పంపించొద్దు అని అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నే తమ పిల్లలను చదివించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజనం వండటానికి నాణ్యమైన స్టీల్ పాత్రలను అందజేయడం జరిగిందని, స్కూల్‌లు ప్రారంభమయ్యే కంటే ముందే అన్ని పాఠశాలలకు బుక్స్,దుస్తులు సిద్ధం చేసిందని,అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్స్,క్లాస్ రూంలో లైట్స్, ప్యాన్స్, బెంచీలు ఇలా అన్ని వసతులు కల్పించిందని తెలియజేశారు.

ప్రధానోపాధ్యాయులు పాండు మాట్లాడుతూ.. మా బడిలో చదువుకునే విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయని గ్రామ ప్రజలు ఇది గ్రహించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. గతంలో నిర్మించిన స్కూల్ కాంపోండ్ వాల్ కూలీపోయిం దని దీని స్థానం లో కొత్త కాంపౌండ్ వాల్ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని,వంటరూము బాగాలేదని దాని కూడా మరమ్మత్తు చేయించాలని డిఈఓను కోరడం జరిగింది. అదేవిధంగా ఈరోజు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడానికి చిన్నారులకు ఫలకలు డొనేట్ చేసిన టీచర్ రామకృష్ణకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ..పేద విద్యార్థుల చదువుకై గతంలో మానాన్న స్వర్గీయ కె రామస్వామి (రిటైర్డ్ టీచర్) మరియు ప్రస్తుతం మేము మావంతు సహాయం చేస్తునే ఉంటాం అని తెలియజేశారు. అదేవిధంగా మానాన్న రామస్వామి జ్ఞాపకార్థం హైస్కూల్లో పదవ తరగతిలో మొదటి, రెండవ ర్యాంక్ పొందిన విద్యార్థులకు గత 5 సంవత్సరాల నుండి నగదు ప్రోత్సాహకం ఇస్తున్నామని ఇది ఇక ముందు కూడా ఇస్తామని తెలిపారు. అనంతరం అరుణోదయ యూత్



ప్రెసిడెంట్ జి.గోపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలో కంటే కూడా నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాళ్ళ కు ఉన్న అపోహలు అన్ని వదిలేసి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని తెలియజేశారు.

అదేవిధంగా మా యువజన సంఘం తరపున గత 20 సంవత్సరాలుగా తమ వంతు సహకారం విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు.విద్యార్థులు సెల్ ఫోన్ లకు, టీవీ లకు వీలైనంత వరకూ దూరంగా ఉండాలని,చదువు మీదే దృష్టి పెట్టి మంచిగా చదువుకొంటే ఉన్నతస్థాయికి ఎదుగుతారని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రేణుకాదేవి,ఎంఈఓ వెంకట్, దోమ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,ప్రైమరీ స్కూల్ హెచ్ యం పాండు, హైస్కూల్ ఇన్ చార్జ్ హెచ్ యం బాల్ రాజు, ఉపాధ్యాయ బృందం, ఏపీసీ ఛైర్మన్స్ అనసూయ, రేణమ్మ, సుజాత, అంగన్వాడి టీచర్స్ మైసమ్మ, సువర్ణ మరియు ఏపిఓ సురేష్, పిఏసియస్ డైరెక్టర్స్ మల్లేశం,శ్రీనివాస్ మరియు మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాఘవేందర్ రెడ్డి, ఎర్ర సారంగి, ఎర్ర ఇస్తయ్య, కైసర్, సుధాకర్, బైండ్ల చెంద్రయ్య విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**పరిగి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని బాలుర ప్రాథమిక పాఠశాల ప్రాథమిక బాలికలు పాఠశా లలో మండల విద్యాధికారి ఎం గోపాల్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎం గోపాల్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని, విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, విద్యార్థికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న దుస్తులు, నోట్ బుక్కులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు క్రమంగా అందించి విద్యార్థి ఎదుగుదలకు తోడ్పడాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ప్రతి ఒక్క విద్యార్థి తన తల్లిదండ్రులకు, పాఠశాలకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు విద్య నేర్పించే ఉపాధ్యాయులకు కృషి చేయాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి అరత గల ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ బడులకి విద్యార్థులను పంపించాలని అక్షరాభ్యాస కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు మండల విద్యాధికారి గోపాల్ కోరారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకునేందుకు పాఠశాలలో అన్ని వసతులు సౌకర్యాలను అందించాలని, వారి ఎదుగుదలలో చదువు యొక్క ప్రాముఖ్యత గురించి అంశాలను బాగా బోధించి వారిని ఉన్నత విద్యావంతులుగా తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉన్నదని సూచించడం జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని ఇంటి దగ్గర కచ్చితంగా హోంవర్క్ చేయించాలని, ఒకవేళ విద్యార్థి చదువులో వెనకబడి ఉంటే ప్రతినెల పేరెంటి టీచర్ మీటింగ్ ప్రతి పాఠశాలలో కూడా నిర్వహించబడుతుందని కావున వెనకబడి ఉన్న విద్యార్థి యొక్క విద్య స్థాయిని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఉపాధ్యాయులకు వివరించి వారి ద్వారా విద్యా స్థాయి పెంచే విధంగా చూడాలని అన్నారు. తల్లిదండ్రుల ఫోద్బలం కూడా ఉండాలని అప్పుడే క్లాసులో కూడా ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని నేర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణయ్య, జడ్పిహెచ్ఎస్ పరిగి (జి) గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణా రెడ్డి అలాగే కాంగ్రెస్ నాయకులు బీ మహిపాల్, మాణిక్యం, కుడుముల యాదయ్య తోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో జరిగిన విద్యుత్ వినోయోగదారుని సమస్య పరిష్కార వేదిక పాల్గున్న వినియోగ దారులతో అధికారులు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్.13 (ప్రజాజ్యోతి) :** విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే లక్షంగా విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కు స్పదన వచ్చింది ఈ లాంటి అవకాశాలను వినియోగ దారులు సద్వినియోగం చేసుకువలని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) చైర్మన్ లలిత తెలిపారు. బోయినపల్లి లోని విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను డీఈ గోపాల్ రావు అద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన (సీజీఆర్ఎఫ్) చైర్మన్ లలిత, మేయింబర్ అఫ్ ఫైనాన్స్ శోభా లకు ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు తమ సమస్యలపై వారికీ వినతి పత్రాలు అందజేశారు. వీటిని పరిశీలించిన వారు సత్వరమే పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్బంగా సుమారు ఇరవై కి పైగా ఫిర్యాదు అందాయని , అందులో ఓల్డ్ బోయినపల్లి కి సంబంధించిన అధికారుల పైన ఫిర్యదులు అందినట్లు తెలిపారు రాజు కాలనీలో పలు విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు, శిధిల వాస్తులో వున్నా స్థంబాల స్థానం లో కొత్తవి ఏర్పటు చేయాలని ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. కొత్త సర్వీసులు మీటర్ల ఏర్పాట్ల విషయం లో ఫిర్యాదుల తోపాటు వివిధ రకాల సమస్యల పైన ఫిర్యదులు అందినట్లు తెలిపారు, వినియోగ దారులకు ఎప్పుడు ఎల్లాంటి సమస్యలు వచ్చిన క్రింది స్థాయి సిబందికి సమాచారం అందించడమే కాదు డీఈ, ఏ డీ ఈ అధికారుల వరకు సమాచారం అందించి ఫిర్యాదులు చేయాలనీ తెలిపారు. అంతేకాకుండా ఆన్లైన్‌లో సీజీఆర్ఎఫ్‌కు లేదా సీజీఆర్ఎఫ్ 8 -3 -167 , వెంగళ రావు నగర్ హైదరాబాద్ పోస్టల్ ద్వారా సమస్యల వివరాలు పూర్తిగా తెలుపుతూ సంబంధిత పేపర్లు జత పరిచి ఫిర్యాదులు చేయవచ్చు అని తెలిపారు. విద్యుత్ మీటర్ రీడింగ్‌లను సకాలంలో తీయాల్సి ఉందన్నారు. సమస్యలను స్థానిక అధికారులు పరిష్కరించనప్పుడు తగిన ఆధారాలతో ఫోరం దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకురావా లన్నారు. అప్పుడు సేవల్లో జాప్యానికి పరిహారం చెల్లిం చాల్సి ఉంటుందన్నారు. ఫోరంలో కేసులు వేయడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదన్నారు. విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చే అంతరాయములు, హెచ్చు తగ్గుల సమస్యలు, విద్యుత్ మీటర్ల సమస్యలు, కొత్త సర్వీసులు ఇచ్చుట తోపాటు పలురకాల సమస్యలను వారం రోజులలో పరిష్కరించాలని అధికారులకు సిబం దికి ఆదేశించారు. లేదట చెర్యలు తప్పవని హెచ్చరిం చారు, కార్యక్రమంలో వివిధ ప్రాంత లేనిది వినియోగ దారులు, స్థానిక అధికారులు, సిబంది పాల్గున్నారు.

# వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమస్యలు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి - జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి బంజారా కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమస్యలు రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్యుఎస్ అధికారులు, పార్టీ నాయకులు కలిసి పర్యటించిన కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్ష కాలాన్ని దృష్టి ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందుకు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక్కడ ఉన్న పెద్ద సమస్య భూగర్భ డ్రైనేజ్ లైన్ లేకపోవడం, అదే విధంగా మట్టి రోడ్డు ఉండడంతో వరద నీరు చేరుకొని ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని అన్నారు. ఈ సమస్య చాలా రోజులు ఉందని కాలనీ డౌన్‌లో ఉన్నందువల్ల ఇక్కడ వరద నీరు చేరుకుం టున్నాయని, వీలైనంత తొందరగా వరద నీరు మళ్లించే విధంగా డ్రెయినేజీ లైన్ నిర్మించడానికి పూర్తి స్థాయి ప్రణాళికలు చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు, అదేవిధంగా నూతన పైప్ లైన్ మ్యాచ్ అయ్యే విధంగా దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు డిజిఎం రేణుక,సూపర్వైజర్ ప్రసాద్, జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, బిజెపి నాయకులు బుచ్చిరెడ్డి,చందు నాయక్, ఎల్వీ రెడ్డి, తలారి చిన్న, మన్మోహన్ రెడ్డి, శ్రీకాంత్, శంకర్, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది శేఖర్, రాకేష్, స్థానిక బస్తి మహిళలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బడిబాట

- పిల్లలను అంగన్వాడీలో చేర్పిద్దాం పౌష్టికాహారాన్ని అందిద్దాం







**పరిగి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** చిన్నారుల మూడేళ్ల వయస్సు పూర్తికాగానే స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని సీడీపీఓ మెహరున్నిసా బేగం అన్నారు. ఐసిడిఎస్ పరిగి ప్రాజెక్టులో భాగంగా చిట్యాల సెక్టర్‌లో శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట..అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంగన్వాడీ ప్రాంగణంలో కిచెన్ గార్డెన్ లు అభివృద్ధి, చిన్న చిన్న కూరగాయల మొక్కలు పెంచితే, అవి పిల్లలకు ఉపయోగపడతాయని సీడీపీఓ మెహరున్నిసా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉజ్వల, ఏడ్ల్యూటి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణి స్త్రీలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రవికుమార్ యాదవ్‌ను కలిసిన బీజేపీ శ్రేణులు

గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని సొంతింటికి తిరిగి వచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ ను మసీద్ బండలోని అయన కార్యాలయం లో శుక్రవారం మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్, అభిరామ్, జాజేరావు శ్రీను, ప్రభాకర్, నరేష్, హరీ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

- హయత్ నగర్ సర్కిల్ 3డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 13 (ప్రజాజ్యోతి) :** వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ ఆదేశాలతోఎల్బీనగర్ జోన్ పరిధిలోని జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3లో ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ఈ నెల3 నుండి25వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య తెలిపారు.ఇందులో భాగంగా హయత్ నగర్ సర్కిల్ 3 పరిధిలోని హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీలో డిప్యూటీ డి నీలిమతో కలిసి శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిసి తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో భాగంగా ప్రజలు అంటువ్యాధుల బారినపడకుండా కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తరలించడం జరుగుతుందన్నారు.రోడ్లపైన మట్టి కుప్పలు పేరుకుపోయివరద నీరు వెళ్లకుండా నిలిచి కాలనీలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంటుందనిసమస్యను దృష్టిలో ఉంచుకొని యంత్రాలు సనిటేషన్ సిబ్బంది సహాయంతో మట్టిని తొలగించడం జరుగుతుందన్నారు.రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి వర్షాకాలంలో వరద నీరు సాఫీగా ముందుకు వెళ్లేందుకుచర్యలు తీసుకుంటున్నామన్నారు.అందుకు కాలనీవాసులందరూ సహకరించాలని తిప్పర్తి యాదయ్య విజ్ఞప్తి చేశారు.వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఎస్ ఎస్ చంద్రశేఖర్ రెడ్డి,జవాన్ శ్రీనివాస్ రావు,ఫీల్డ్ అసిస్టెంట్ పగిళ్ల నాగన్న, పి.రాకేష్,డి. నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు
- రాజకీయంగా శ్రీకాంత్ గౌడ్ మరింత ఎదగాలని- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం తిరుమల తిరుపతిలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శన భాగ్యాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని విఐపి దర్శన సమయంలో ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామి ఆశీస్సులతో ఆయన రాజకీయ జీవితంలో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి పవిత్రమైన సందర్భంలో, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,ఇది జీవితంలో మరిచిపోలేని క్షణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ గౌడ్,రవీందర్ రెడ్డి,ఎం.బోజి రెడ్డి,అనేగౌని శ్రీధర్ గౌడ్,చంద్రన్ గుట్ట శ్రీనివాస్, ఎం.ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ హైదర్ గూడలో అగ్ని ప్రమాదం

- ఎస్సార్ యూని గ్యాస్ బంకులో వెల్డింగ్ చేస్తుండగా చెలరేగిన మంటలు
- ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు






**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ఓ గ్యాస్ బంక్ లో వెల్డింగ్ చేస్తుండగా మంటలు చెలరేగి ఇద్దరి కార్మికులకు తీవ్ర గాయాలైన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ గూడలో చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడలో ఉన్న ఎస్సార్ యూని గ్యాస్ బంక్‌లో శుక్రవారం లీక్ అయిన హెయిర్ పైపుకు వెల్డింగ్ వెల్డింగ్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి వెల్డింగ్ చేస్తున్న కార్మికులు మాధవ్, గోపి లకు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి వెంటనే క్షతగాత్రులలో ఆసుపత్రికి తరలించారు ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలి

- బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర
- 100 రోజుల ప్రణాళికలో భాగంగా బండ్లగూడలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తపై అవగాహన కల్పించిన కమిషనర్ శరత్ చంద్ర

**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరూ చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ ఎస్టి మైఖేల్ కాలనీలో తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించిన బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరువేరుగా వేసి మున్సిపల్ నుండి వచ్చే చెత్త ఆటోలోనే మాత్రమే వేయాలన్నారు. వ్యాపార సముదాయాలు, ప్రతి ఒక్కరూ ఇంటిలోని చెత్తను చెత్త బండ్లోనే మాత్రం వేయాలని రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తే జరిమానా తప్పదన్నారు. పారిశుద్ధ్యంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అందరి సహకారంతోనే అనేకమార్లు అవార్డులు కూడా రావడం జరిగింది అన్నారు. ఇకముందు కూడా మున్సిపల్ సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, సానిటరీ జవాన్లు శ్రీధర్, తౌఫిక్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసమే ఉజ్వల భవిష్యత్తుకు నాంది

## - జిల్లావిద్యాశాఖాధికారి రాము

మల్లాపూర్ జూన్ 13,ప్రజాజ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం చేబట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమము లో బాగంగా మల్లాపూర్ మండలంలోని హుస్సేన్నగర్ ప్రాధమిక పాఠశాలలో సామూహిక






అక్షరాభ్యాసాన్ని జిల్లా విద్యాశాకాధికారి రాము ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి జీవితము లో ఏది సాధించాలన్న విద్య అతి ముఖ్యమని అలాంటి విద్యార్జనకు నాంది అక్షరాభ్యాసామని,ఇదే మీభవిష్యత్ కు పునాది అయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు.అలాగే మండలంలోని మొగిలిపేట ప్రాధమిక,ఉన్నత పాఠశాలలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి జాగ్రత్తలు తెలియజేశారు.తాను పనిచేస్తున్న పాఠశాలలో తన పిల్లల్ని చేర్పించిన ఉపాధ్యాయుడు రాజేందర్ ను అభినందించారు.ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి మహేష్,ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి,లక్ష్మన్న,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

మల్లాపూర్ జూన్ 13,ప్రజాజ్యోతి:

మండలంలోని రత్నాపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని మండల తహసిల్దార్ రమేష్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల పెరుగుదల,ఇతర రికార్డులను



తహసిల్దార్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం యొక్క భౌతిక మౌలిక సదుపాయాలు,ఆహార పదార్థాల సరఫరా, ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నయాబ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డుకు భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, జూన్ 13,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ 9వ వార్డు లో 11 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ



కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,డిఈ నాగేశ్వర్,సాగర్ రావు,సత్యం రావు,రఘుపతి బ్రహ్మాండభేరినరేష్,బాలే శంకర్,మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్ లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ధన్వంతరి దేవాలయం లో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, జూన్ 13,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ చింతకుంట సమీపంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో పదవ శుక్రవారం రోజున జ్యేష్ట మాసం, కృష్ణ పక్షం, విదియ పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, చిలక ముక్కు విష్ణు ఆచార్య, మరియు మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, లత, జయశ్రీ, సంధ్య, శ్రీనిజ, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతిలో రెండు గ్రామాల పంచాయతీ

## రెవెన్యూ సమస్యను తీర్చాలంటూ వినతి

## స్పందించిన జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్

మల్యాల ,జూన్ 13, ప్రజాజ్యోతి:
భూభారతి రెవెన్యూ సదస్సులో రెండు గ్రామాల పంచాయతీ ఆర్డీవో దృష్టికి వచ్చింది. మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో జరుగుతున్న భూభారతి సదస్సును జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్ శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంలో రామన్నపేట గ్రామానికి చెందిన గ్రామస్తులు ఎదుర్కొంటున్న గ్రామపంచాయతీ రెవెన్యూ సమస్యలను ఆర్డిఓ దృష్టికి తీసుకువెళ్లారు. యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నేరెళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని ఆర్డీవో కు సమర్పించారు. ఆ లేఖలో రామన్నపేట గ్రామం పెద్ద గ్రామమని జనసంఖ్య కలదని తెలిపారు. తమకు రెవెన్యూ గ్రామమైన నూకపెల్లి వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా రెవెన్యూ గ్రామమైన నూకపల్లి గ్రామపంచాయతీ తమ పరిధిలో గల స్థలాలకు ఇంటి నిర్మాణ అనుమతులు ఇస్తున్నారని, రామన్నపేట




గ్రామ సర్వే నెంబర్లను తెలుపుతూ గెజిటె కాఫీ మంజూరు చేయాలని తమ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని అ లేఖలో కోరారు. సర్వే నెంబర్లను అనుసరించి ఏ గ్రామంలో ఉంటే ఆ గ్రామం వారే అనుమతి ఇచ్చేలా ఎంపీడీవో, డిపిఓ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను అర్థం చేసుకున్న ఆర్డిఓ మధుసూదన్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు నేరెళ్ల సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, గడ్డం మల్లారెడ్డి కిషన్ రెడ్డి, తిరుపతి ,రమేష్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు ఒక్కరికీ 15000 వేల రూపాయలు జరిమాన

జగిత్యాల, జూన్ 13,(ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2022 జూన్ 8తేదీన మొరపల్లి గ్రామ శివారులో గల చెరువులో ఎవరో గుర్తు తెలియని మహిళ అనుమాదాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నది అనే గ్రామ సెక్రెటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ అనుమానాస్పద మహిళ మృతి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును అప్పటి సీ.ఐ కృష్ణ కుమార్ దర్యాప్తు చేయడం చేయగా సదరు మహిళ పేరు అంజలి గ్రామము తాటిపల్లి మండలం మల్యాల గా గుర్తించడం జరిగింది. ఈ యొక్క కేసు ను మరింత లోతుగా విచారణ చేయగా అంజలి యొక్క మానసిక ఆరోగ్యం బాగా లేక ఆమె యొక్క భర్త అయిన కోట్ల రాజశేఖర్ చాలా ఆసుపత్రులు తిరిగి ఎక్కడ కూడా ఆరోగ్యం నయం కాకపోగా అతను మానసిక ఒత్తిడికి గురై తన యొక్క భార్యను చంపడం వల్ల తాను సంతోషంగా ఉండవచ్చని పథకం ప్రకారం అతని స్నేహితుడైన అడువాలు నరేష్ ను సంప్రదించి వారు ఇద్దరు కలిసి మోరపల్లి గ్రామ శివారులో గల చెరువు దగ్గరికి 2022 జూన్ 7 తేది న అంజలిని తీసుకొని వెళ్లి పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో ఆమె గొంతు కోసి చెరువులో పడేయడం జరిగింది.కేసు ను దర్యాప్తు చేసిన పోలీసులు ఈ యొక్క నేరం చేసిన నిందితులు అయన కోట్ల రాజశేఖర్, వయస్సు 33 సంవత్సరాలు,అడువాలు నరేష్ వయస్సు 27 సంవత్సరాలు,అను ఇద్దరని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. కేస్ ను విచారించిన న్యాయమూర్తి ఎస్. నారాయణ 1స్ట్ అడ్ల్. డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి, జగిత్యాల ఇద్ధరు నిందితులకు జీవిత ఖైదు పాటు ఒక్కరికీ 15000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

# పోషణతో కూడిన విద్య అందించడం లక్ష్యం

బీర్ పూర్, జూన్ 13,( ప్రజాజ్యోతి)

అంగన్వాడి కేంద్రాలలో పోషణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని ధర్మపురి ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీ అన్నారు. శుక్రవారం బీర్ పూర్ మండలంలోని తుంగుర్ గ్రామంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. మూడు నుంచి ఐదేళ్ల పిల్లల నమోదు, ప్రీస్కూల్ హాజరు పెంచడం అమ్మ మాట అంగన్వాడి బాట లక్ష్యం అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడి కేంద్రం బడులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబసును రూపొందించారని, ఆట పాటలతో పిల్లలకు విద్య, సృజనాత్మక వెలికితీయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీలలో పిల్లలకు ప్రభుత్వం యూనిఫాం, ఆట వస్తువులు, ఫర్నిచర్, మ్యాట్లు, ప్రియదర్శిని పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలకు అమ్మ ఒడి అనంతరం అంగన్వాడి బడి ఒడి ద్వారా మెరుగైన సేవలు అందజేయనున్నామని తల్లిదండ్రులు దగ్గరున్న అంగన్వాడీలలో పిల్లలను చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని, అనంతరం ఎం.పీ.పీ.ఎస్ తుంగూర్ స్కూల్లో కొత్తగా నమోదు అయిన పిల్లలకు అందరికీ అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. తల్లులందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి



ఐసీడీఎస్ ధర్మపురి ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీ సూచించారు. సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ సమయపాలన పాటిస్తూ తల్లుల యొక్క సలహాలను కూడా తీసుకొని అంగన్వాడి సెంటర్లో పరిశుభ్రతను పాటిస్తూ ప్రీస్కూల్ పిల్లల సంఖ్య పెంచుకునేందుకు పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ వాణి శ్రీ, బీర్ పూర్ సెక్టార్ సూపర్వైజర్ శైలజ, ఎం.ఈ.ఓ నాగభూషణం, స్కూల్ టీచర్స్ హేమలత, రజిత, జనార్ధన్, నారాయణరెడ్డి, అక్షయ్, వివో సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ రమ, లక్ష్మి, విజయలక్ష్మి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు పంపిణీ

కొనరావుపేట:జూన్.13(ప్రజా జ్యోతి)
మండలంలోని నిమ్మ పెల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన లభిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ నాగండ్ల భూమేష్ లవన్ నరేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# సింగరేణి ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్జీ1 జిఎం

గోదావరిఖని , జూన్ 13 (ప్రజా జ్యోతి)

సింగరేణి ఆర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.శుక్రవారం ఆస్పత్రిని సందర్శించిన జిఎం హాస్పిటల్ లో మందుల స్టోరేజ్ స్థితిని,పేషెంట్ లకు అందిస్తున్న మందుల వివరాలను నేరుగా ఫార్మసి కౌంటర్ వద్ద ఉద్యోగులను అందుతున్న మెడిసిన్ వివరాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ రామగుండం ఏరియా హాస్పిటల్ ప్రతిరోజు ఉద్యోగులు,రిటైర్ అయిన ఉద్యోగులు,ఉద్యోగులజ కుటుంబాలకు వైద్య సేవలు అందిస్తుందన్నారు.ప్రతిరోజు దాదాపుగా ఏరియా హాస్పిటల్,డిస్పెన్సరీలు కలుపుకొని 2500 మందికి ఓపి సేవలు అందిస్తున్నామని,ఉద్యోగుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఏరియా హాస్పిటల్ లో వైద్య సేవలు,కార్పొరేట్ హాస్పిటల్స్ లో రిఫరల్ పంపించి యాజమాన్యం అన్ని విధాల తోడ్పడుతుందన్నారు.700 రకాల మందులు ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ప్రతి సంవత్సరం ఉంటాయని,ఈ ఏడాది ఏప్రిల్ నుండి రెండు నెలల్లో దాదాపుగా రూ.15 లక్షల ఖర్చుతో అందుబాటులో లేని మందులు కూడా లోకల్ పర్చేస్ ద్వారా తెప్పించి ఉద్యోగులకు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకొన్నట్లు జి ఎం వివరించారు.700 రకాల మందులలో 525 రకాల మందులు ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని,మిగతా 175 రకాల మందులు ఈ నెల ఆఖరుకు అందుబాటులోకి వస్తాయని,గడిచిన ఆరు నెలలలో రామగుండం ఏరియా హాస్పిటల్ లో దాదాపుగా రూ.కోటి 50 లక్షలు వ్యయంతో మందులు ఉద్యోగులకు సరఫరా చేయబడ్డాయన్నారు.ప్రతి రెండు సంవత్సరాలకు టెండర్ ప్రక్రియ ద్వారా మందుల కంపెనీలు మారుతుంటాయని,ఉద్యోగికి అవసరం ఉన్న మందులు అదే మెడిసిన్ గానీ,వేరే వేరే కంపెనీలో ఇస్తామని చెప్పారు.మందులకోసం హాస్పటల్ కు వచ్చు ఉద్యోగులు,పేషెంట్ లు ఎలాంటి అపోహలకు పోవద్దని సింగరేణి కంపెని ఎల్లప్పుడూ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు.కార్మికుల కోసం అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని వెల్లడించారు.ఈ విషయంపై ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు కంపెనీకి సహకరించాలని జిఎం విజ్ఞప్తి చేశారు.జిఎం వెంట డివైసిఎంఓ డాక్టర్ అంబిక,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి,ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ"

చొప్పదండి, జూన్ 13(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం ఆర్నకొండ ( నోముల రాజయ్య పల్లి )అంగన్వాడీ కేంద్రంలో" శుక్రవారం సభ" నిర్వహించారు. తల్లులకు బిడ్డల పెరుగుదలపై అవగాహన కల్పించారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలకు బాలామృతం ఇస్తామని తెలిపారు. "అమ్మ మాట అంగన్వాడిబాట" కార్యక్రమంలో భాగంగా పిల్లల గృహాలను సందర్శించారు. తల్లులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అరుణ, హెచ్ ఏ నారాయణరెడ్డి, ఏడబ్ల్యుటి సరోజన, సిహెచ్ అఖిల, సుమలత, శ్రీలత, కే అఖిల, శిరీష, సుగుణ, కీర్తన తదితరులు పాల్గొన్నారు.



# రక్త దానం చేయడం సామజిక బాధ్యత

చొప్పదండి, జూన్ 13(ప్రజా జ్యోతి):
ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా రక్త దాతల సేవలు గుర్తిస్తూ పదేండ్ల కాలంలో 39 సార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలు నిలిపారు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన గొల్లపల్లి నరేశ్. బీ నెగిటివ్ బ్లడ్ కావాల్సిన వారికి అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ.. తన వంతు సమాజ సేవ చేస్తున్నారు. అదే విధంగ ప్రత్యేక రోజుల్లోనూ రక్తదానశిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. వరల్డ్ డోనర్స్ డే సంద ర్భంగా రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు.అలాగే ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు, పెళ్లిరోజు, వివిధ శుభకార్యాలు రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని నరేష్ కోరారు.



తనలాగే సామాజిక బాధ్య తతో ముందుకు వచ్చేవారు 96529437695 నెంబర్ కు సంప్రదించాలనిసూచిస్తున్నారు

# యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు

కొనరావుపేట: జూన్.13(ప్రజా జ్యోతి)
వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని



మండలంలోని కొలనూరు గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు మొక్కారు అలాగే బీరప్ప మహంకాలమ్మ కు నైవేద్యాలు సమర్పించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్థుల కు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

ఇల్లందకుంట,జూన్13,(ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండల కేంద్రలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఒకటో తరగతి విద్యార్థుల కు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కె రాములు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో




నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫామ్స్ అందించడం జరుగుతుందని తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే గోపి, ఉపాధ్యాయులు బీ వరలక్ష్మి ,ఎస్ సంపత్, జే వీరస్వామి ,సతీష్, పాఠశాల విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ప్రభుత్వం రూపొందించిన నూతన భూ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.అనంతరం అదనపు






భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికిహామార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, అందుబాటులో ఉంటుందని అన్నారు.వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య,హావరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు

## రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల

రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి
రఘునాథపాలెం మండలం పలు గ్రామాలలో శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలహావరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూహాసంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్



సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని,హానాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని,హాభవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. హా మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల



కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకంహానిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు.హాఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.

అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్ణచంద్రరావు, హనుమంతరావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

## హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తడికమళ్ళ యోబు.

సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి).

సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న వాచ్మెన్,పేషంట్ కేర్, పారిశుద్ధ కార్మికులకు గత 5 నెలలుగా వేతనాలు చెల్లికి



చెల్లించటం లేదని వారి సమస్యలని హాస్పటల్ సూపర్నెంట్ అయిన డాక్టర్ వెంకటేశ్వర ను కలిసి శుక్రవారం వినతి పత్రం అందించారు.నిరుపేదలు కాబట్టి వీలైనంత త్వరగా వారి సమస్యలు తీర్చాలని కోరారు. అనంతరం హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తడికమల యోబు మాట్లాడుతూ జీతాలు చెల్లించకుండా వర్కర్స్ ఇబ్బంది పెట్టవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసరావు, యశోద,రమణ,లక్ష్మి, రమ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో రోజుల సమస్య మందా బుచ్చిబాబు చొరవతో పరిష్కారం.

రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి

రఘునాథపాలెం హెడ్ క్వార్టర్ లో ఆటో స్టాండ్ సెంటర్లో గత ప్రభుత్వంలో రోడ్డు విస్తీర్ణంలో సిమెంట్ రోడ్డు అనుకొని బిటి రోడ్డు



వేయడంతో ఆట సెంటర్ కావడంతో అక్కడ రాను రాను భారీ వాహనాలు తిరగడంతో రెండు రోడ్ల మధ్య లోతుగా గుంటలు ఏర్పడి ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ఎంతో రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో, సెంటర్లోనే ప్రజలు, షాపు లీజు దారులు, వాహనదారులు ఎంతోమంది ఈ సమస్య వలన ప్రమాదాలు జరుగుతున్నాయని గత నాయకులు చెప్పిన ఎవరు కూడా స్పందించలేదు. అక్కడ సెంటర్లోనే ప్రజలు ఈ సమస్య గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మందా బుచ్చిబాబు కు ఇక్కడ జరిగే ప్రమాదాలు గురించి తెలియజేయగా ఆ కాంప్లెక్స్ వానర్ అక్కి . వెంకటేశ్వర్లు తో మాట్లాడి సమస్య గురించి తెలియజేయగా ఎమ్మటే స్పందించి ఆ పనికి కావాల్సిన సామాగ్రి తెప్పించి పని వాళ్లను పెట్టి రోడ్డు మరమ్మతులు చేయించడంతో సమస్య పరిష్కారం కావడంతో అక్కడ వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# నేడు రావినూతల సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోనకల్, జూన్ 13,(ప్రజాజ్యోతి): నేడు( శనివారం ) రావినూతల సబ్ స్టేషన్ లో ఉదయం 08 గంటల నుండి 11 గంటల వరకు సబ్స్టేషన్ మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన.



సబ్స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ.టీ.మనోహర్ తెలియజేశారు.కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

# మలేరియా నివారణకు ముందస్తు చర్యలు

టేకులపల్లి,జూన్ 13, ప్రజాజ్యోతి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశానుసారం మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బిసి బాలుర ఆశ్రమ పాఠశాల,కస్తూరి బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల,పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, బీసీ బాలుర హాస్టల్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, కోయగూడెం ఆశ్రమ పాఠశాల,గంగారం ఆశ్రమ పాఠశాలల్లో ,గొత్తి కోయ గుంపులు ఉన్న సిద్ధారం ,మోట్లగూడెం,నాగారపుజోగు గ్రామాలలో మలేరియా నివారణకు తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా గృహము లోపల పిచికారి చేసే ఆల్ఫా సైఫిర్ మిత్రిన్ అనే మందును పిచికారి చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,దోమ పుట్టకుండా,కుట్టకుండా, సీజనల్ వ్యాధులపై, మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ సత్యం,సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగు బండి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది స్వప్న, సులోచన ,మానస ,అరుణ కుమారి స్రవంతి, ధనసరి రాంబాబు, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు



# మార్కెట్ కు అధిక ఆదాయం వచ్చేలా కృషి చేయాలి

ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:
ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కు అధిక ఆదాయం వచ్చేలా



పాలకవర్గం, సిబ్బంది కృషి చేయాలని మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు కోరారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రైతులు పండించిన పంటలను నేరుగా వ్యవసాయ మార్కెట్ లోనే అమ్మకాలు జరపాలని సూచించారు. అనంతరం మార్కెట్ సెక్రటరీ ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను పాలకవర్గం ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది

# ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్

ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:
ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ శానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గర్ల్స్ హై స్కూల్, చింతచెట్ల బడులను సందర్శించి పిచ్చి మొక్కలను సిబ్బందితో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు..



# ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్య

**-విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు**

**-పేద విద్యార్థులకు ఉచిత విద్య**

ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:
ఏజెన్సీ ప్రాంతానికి కేంద్రమైన ఇల్లందులో మార్గదర్శిని స్కూల్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని 14వ నెంబర్ బస్తీలో గల మార్గదర్శిని హై స్కూల్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి విద్య బోధనతో వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఫీజులు కట్టలేని పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడం సంతోషకరమన్నారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవడమే ఈ పాఠశాల విద్య బోధనకు నిదర్శనమని తెలిపారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉండడం గర్వకారణమన్నారు. మార్గదర్శిని పాఠశాలలో విద్యతో పాటు సత్ప్రవర్తన, పెద్దలను గౌరవించడం వంటివి నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ముందుగా పాఠశాల యాజమాన్యం



ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబులకు గురువులైన బొగ్గారపు రామయ్య, సుంకర బోయిన సత్యనారాయణ లను ఎమ్మెల్యే, యాజమాన్యం శాలువా, పూలమాలలు, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, కొంగర బ్రహ్మం, దమ్మాలపాటి నాగేంద్రబాబు, కృష్ణార్జున రావు, టెస్మా రాష్ట్ర నాయకుడు తుమ్మలపల్లి ప్రసాద్, టెస్మా డివిజన్ అధ్యక్షుడు వెంకటస్వామి, హైదరాబాద్ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డా. సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు పైనే నీరు బాగు చేసే వారేరి..?

టేకులపల్లి,జూన్13,ప్రజాజ్యోతి :
మండలంలోని హరిజనవాడ ప్రధాన రోడ్డు పైనే నీరు బాగు చేసే వారేరి..?రోడ్డు పైనే నీరు నిలిచిపోయి ఉండడంవల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. అందులో వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున దోమలు పెరిగి రోగాల బారిన పడతామనే భయంతో బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ప్రతి సంవత్సరం వర్షం పడితే ఒక చెరువుల తలపిస్తుందని హరిజనవాడ ప్రజలు తెలుపుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఓట్ల సమయంలో మాత్రమే హరిజనవాడ గుర్తుకొస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. హరిజనవాడ ఇబ్బందుల్లో ఉన్న ఏ అధికారి ఏ ప్రజాప్రతినిధి ఇటు కన్నెత్తి కూడా చూడరని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు వర్షాకాలం మా హరిజనవాడలో తిరగండి ఒక్కసారి మా ఇబ్బందులు మీకు తెలుస్తాయి మా బాధలు మీకు తెలుస్తాయి హరిజనవాడ ప్రజలు తెలుపుతున్నారు. ప్రజా ప్రతినిధులు త్వరగా చొరవ చూపించి అధికారులచే మాకు కలిగినటి ఇబ్బందిని తొలగించాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు.



# ఘనంగా అంగన్వాడీ బడి బాట

ఇల్లందు, జూన్ 13, ప్రజాజ్యోతి:
పట్టణంలోని 7వ వార్డులో శుక్రవారం అంగన్వాడీ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వార్డు కౌన్సిలర్ సామల మాదవి, సూపర్వైజర్ ధనలక్ష్మి లు మాట్లాడుతూ




పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. 14 నుంచి 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు చిక్కి పంపిణి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరిత, రేణుక, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్య విధానం పై తల్లిదండ్రులకు అవగాహన

దేవరకద్ర జూన్ 13 ప్రజాజ్యోతి

దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం శ్రీవాణి శిశు మందిర్ హై స్కూల్ లో క్రీడో కర్ర్యులం ఆక్టివిటీ విద్యా విధానంపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరైన దేవరకద్ర మండల విద్యాధికారి బలరాం చే పాఠశాల కరస్పాండెంట్ %డ% వసంత సుధాకర్ రెడ్డి గారు, పాఠశాల



ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో క్రీడో ఆక్టివిటీ ల్యాబ్ ను రిబ్బన్ కట్ చేయించారు. క్రీడో ఆక్టివిటీ విద్యా విధానం విద్యార్థులకు ఏ విధంగా ఫలితాలను అందిస్తుందో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా దేవరకద్ర మండలంలో ఎక్కడ లేని ఈ విద్యా విధానం ప్రవేశపెట్టినందుకు విద్యార్థులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల అభివృద్ధి ప్రగతి పదం కై ఎంతటి వ్యయ ప్రయాసలకైనా వెనకాడని మేనేజ్మెంట్ ని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశం, వినోద్ , ఉపాధ్యాయులు చంద్రశేఖర్, భవాని, అన్నపూర్ణ, అశ్విని, శ్రీనివాసులు, భాగ్య, అనంత, ప్రశాంతి, వసంత, వెంకటేశ్వరమ్మ,, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు సహకరించాలి

– వనపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం

వనపర్తి ప్రతినిధి, జూన్ 13 (ప్రజా జ్యోతి): గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు పెద్ద మనసుతో సహకరించాలని వనపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం కోరారు. శుక్రవారం ఘనపూర్ మండలంలోని రైతు వేదికలో ఇరిగేషన్ అధికారి, సర్వేయర్ తో కలిసి గణపసముద్రం రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపసముద్రం రిజర్వాయర్ పూర్తి నిర్మాణానికి 603.46 ఎకరాల భూమి అవసరం ఉన్నదని ఇందులో 388 ఎకరాలు గణపసముద్రం చెరువు లోపల శిఖం పట్టాలు ఉన్నట్లు తెలిపారు. శిఖం పట్టాలు కలిగిన వారు చెరువులో నీరు లేనప్పుడు మాత్రమే ఒక పంట వేసుకోడానికి అవకాశం ఉంటుంది. మొత్తం 603.46 ఎకరాల్లో 991 మంది రైతులు ఉండగా ఇప్పటికే 251 మంది రైతులు భూమి ఇచ్చేందుకు అంగీకారం తెలిపి అవార్డులు తీసుకోవడం జరిగింది. మిగిలిన 740 మంది రైతులు సైతం అంగీకరిస్తే గణపసముద్రం రిజర్వాయర్ పూర్తి అవుతుందని తద్వారా 5200 ఎకరాలకు సాగు నీరు అందించవచ్చన్నారు. ఘనపూర్ మండలం తో పాటు నిజాలపూర్, ముసాపేట, ముహమ్మద్ ఖాన్ పల్లి గ్రామాల రైతులకు సాగునీరు అందుతుంది. భూమి కోల్పోతున్న రైతులకు అక్కడి మార్కెట్ విలువ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరాకు 11 నుంచి 12 లక్షల రూపాయల పరిహారం అందుతుందని వెల్లడించారు. కొంత మంది రైతులు కొంత భూమి కోల్పోతున్నప్పటికీ అనేక మంది రైతులకు సాగు నీరు ఇచ్చి సహాయ పడ్డ వారుగా నిలిచిపోతారనీ రైతులకు విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం ఇవ్వడంతో జరుగుతుందన్నారు. గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. ఇరిగేషన్ డి. ఈ నరేందర్ రెడ్డి, సర్వేయర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వ పొంగులేటి

1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లు బఫర్ జాబితా కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలి

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 13: పార్టీలు రాజకీయాలకతీతంగా పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ,



సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, లతో కలిసి పెద్దపల్లి జిల్లాలో పర్యటించి ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్ స్టేషన్ కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. పెద్దపల్లి పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చందపల్లి రాంపల్లి గ్రామంలో నిర్మించిన 466 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజలతో సత్సంబంధాలు ఉంటూ సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. సన్న బియ్యం లో పురుగులు ఉన్నాయని కొందరు రాజకీయాల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు అటువంటివారిని ఇంటికి పంపిన విషయం గుర్తుంచుకోవాలని మంత్రి పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. భూ భారతి సాధించు చట్టంలు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ధి పొందారని, అనేక మంది రైతులకు కష్టాల్లో మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఈ రోజు ప్రారంభించిన అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు అందించామని, బ్యాలెన్స్ పనులు మౌలిక వసతులు కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేసి వాటిని పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఇందిరమ్మ మొదటి విడత పథకంలో 1000 ఇండ్లు బఫర్ క్రింద అదనంగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, బెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందుబాటులో పెద్దపల్లి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా 7 కోట్ల రూపాయలతో త్రాగు నీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేసామని చెప్పారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 200 కోట్లతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇండియా గురుకులాల నిర్మాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 2023 ఎన్నికల కంటే ముందే 450 మంది లబ్ధిదారులను డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో కోసం నిర్ణయించామని, అక్కడ మౌలిక సదుపాయాలు లేని కారణంగా గత 18 నెలల కాలంగా లబ్ధిదారులు ఇండ్లలోకి వెళ్లలేకపోయారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డి.ఎం.ఎఫ్.టి, అమృత్ పథకాల కింద నిధులను వినియోగించుకొని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. రామగుండం పట్టణంలో కూడా 650 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నాయని, అక్కడ మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయని మరో రెండు నెలల కాలంలో వాటిని పూర్తి చేసి మంత్రి సమయం తీసుకొని పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఓదెల, శ్రీరాంపూర్ మండలాలలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయని వాటిని పూర్తి చేసిన వెంటనే అందిస్తామని అన్నారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ 4.5 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తి చేయని ఇండ్లకు, స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు , డ్రైనేజీ వ్యవస్థ అంటే మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ లను నేడు ప్రారంభించుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 82 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పూర్తయ్యాయని, 52 కోట్లతో 100 పడకల ఆసుపత్రి భవనం నిర్మిస్తున్నామని, ఇప్పటివరకు 34 పీల్ల పని ఖరారు అయిందని అన్నారు. పెద్దపల్లి బస్ డిపో కల ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందని, రాబోయే సంక్రాంతి నాటికి బస్ డిపో పూర్తవుతుందని అన్నారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రులలో గణనీయంగా ప్రసవాలు జరుగుతున్నాయని, శిశువులకు ఉండే ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం డి.ఈ.ఐ.సి ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 20 మంది చిన్నారులకు చికిత్స అందించామని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగ్గా ప్రభుత్వ ఆసుపత్రి పని చేస్తుందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నేడు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 4 పోలీస్ స్టేషన్ లను ఒకేసారి ప్రారంభించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు మంత్రివర్యులు శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని , అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలయ్యే చేయడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగరంలో మరో ఆసుపత్రి కార్యాలయం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. 650 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మత్తు, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం చేయాలని, 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పిల్లర్ దశలో ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 100 సంవత్సరాలు దాటిన చెక్కుచెదరని వృక్షం..

దేవరకద్ర జూన్ 13 ప్రజా జ్యోతి

దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న వృక్షము 100 సంవత్సరాలు పైనే దాటిన కూడా ఇప్పటికి ఇంకా చెక్కుచెదరకుండా ఉన్నది. అదే వృక్షం కింద చాలా విద్యార్థులు చేరుకుని చేసినవారు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారు. మొదట్లో ఆ వృక్షం వద్ద పాత ఎంపీడీవో కార్యాలయం ఉన్నది. మొదట్లో అది పాఠశాల ఉన్నది ఆ పాఠశాలలో చాలామంది విద్యార్థులు చదువుకున్నారు. చదువుకున్న వారందరూ కూడా ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆ వృక్షం వంద సంవత్సరాలు పైనే దాటినా కూడా ఇప్పటికింకా చెక్కుచెదరకుండా అలాగే ఉన్నది. ఎంత గాలి వచ్చినా తుఫాను వచ్చినా కూడా ఆ వృక్షం కూడా నేలకు ఒరిగి కింద పడదు. ఆ వృక్షం వద్దనే మహాత్మా గాంధీ విగ్రహం కూడా ఉన్నది. ఆ వృక్షంవల్ల కొందరికి లాభాలు కూడా ఉన్నాయి. చాలామంది యువకులు పెద్దలు ఆ వృక్షం వద్ద నిలబడి ఉంటే అనేక పనులు సఫలీకృతం అవుతాయని నమ్మకం. అందుకే పెద్దలు అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అని అన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

మొదటిపేజీ తరువాయి..

రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి మేజర్ జనరల్ హొస్సేన్ సలామి, ఇతర సీనియర్ అధికారులు మృతి చెందారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా ధ్రువీకరించింది. దీంతో ఇరాన్ సైన్యానికి భారీ దెబ్బ తగిలింది. కాగా, ఈ దాడులపై స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ.. ఇజ్రాయిల్ పై ప్రతీకారం తీర్చుకుంటామని.. కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ శుక్రవారం తెల్లవారుజామున చేసిన దాడులతో ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి కూడా ఈ దాడిలో మృతి చెందినట్లు– ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. దీనిని ప్రభుత్వ మీడియా సంస్థ ఐఆర్‌ఐఎన్‌ ధ్రువీకరించింది. ఇక ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే ఇరాన్ టాప్ అణుశాస్త్రవేత్తలు కూడా మరణించారు. వీరితోపాటు– సైన్యంలోని సీనియర్ జనరల్స్ కూడా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఐఆర్‌జీసీ చీఫ్ హొస్సేన్ సలామి కూడా ప్రాణాలు కోల్పోయారు. బాఘేరి టెహ్రాన్‌లో జన్మించారు. ఆయన ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్‌లో చాలాకాలం పనిచేశారు. 2016లో ఇరాన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. దేశంలో ఇదే అత్యున్నత సైనిక పదవి. మిలిటరీ ఇంటెలిజెన్స్‌లో ఆయన నిపుణుడు. 1980లో ఐఆర్‌జీసీలో చేరి ఇరాన్–ఇరాక్ యుద్ధంలో పోరాడారు. పొలిటికల్ జియోగ్రఫీలో ఆయన పీహెచ్‌డీ చేశారు. బాఘేరి మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారన్న ఆరోపణలతో అమెరికా, కెనడా, యూకే, ఐరోపా సమాఖ్య ఆయనపై ఆంక్షలను విధించాయి. 2022–23లో మాషా అమిని మృతికి నిరసనగా చేపట్టిన ఆందోళనలను కూడా ఆయనే అణచివేశారు. ఇజ్రాయెల్ చేసిన దాడులకు తాము ప్రతీకారం తీర్చుకొంటామని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రకటించారు. –టెల్‌అవీవ్‌కు తీవ్రమైన శిక్షను విధిస్తామన్నారు. –టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ తొలుత దాడులు చేసింది. ఆ తర్వాత శుక్రవారం ఉదయం రెండో దశ దాడులు ప్రారంభించినట్లు– స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌లోని న్యూక్లియర్ ఎ+–లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్ అవీవ్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే ఐదు విడతలుగా దాడులు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రం ధ్వంసమైనది ఐఏఈఏ (అంతర్జాతీయ అణుశక్తి సంసంథ) ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ చీఫ్ గ్రోసీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఐఏఈఏ ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన చెందుతోంది.. ఇరాన్‌లో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తోంది. రేడియేషన్ లీకేజీ స్థాయిపై సమాచారం కోసం ఇరాన్ అధికారులను సంప్రదిస్తోంది. ఆ దేశంలో మా పరిశీలకులతో కూడా టచ్‌లో ఉన్నాం' అని పేర్కొన్నారు.

# ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య

మొదటిపేజీ తరువాయి..

చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నందున పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని. ఈ నేపథ్యంలో ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు



కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు– కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు– బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుదేవేయ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కేటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సెలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# నగరంలో పలుచోట్ల వర్షం

మొదటిపేజీ తరువాయి..

రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు– మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు– వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వీలైనంత వరకు ప్రాణ, ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించే దానికంటే నష్టం



జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ– వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ– నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

## టాటా గ్రూప్ చరిత్రలో ఇదో చీకటి రోజు

మొదటిపేజీ తరువాయి..

షాక్‌లో ఉన్నామని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దీంతోపాటు– ఈ ఘటనపై తాము పూర్తి పారదర్శకంగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మాటలతో సాంత్వన ఇవ్వలేము. కానీ ఈ ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని లేఖలో పేర్కొన్నారు. ఎక్కడ తప్పు జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ తన సందేశంలో చెప్పారు. భారతదేశం, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ నుంచి విచారణ బృందాలు అహ్మదాబాద్‌కు చేరుకున్నాయన్నారు. ఈ క్రమంలో టాటా గ్రూప్ పూర్తి సహకారం వారికి అందిస్తుందని ఆయన వెల్లడించారు. మేము వాస్తవాలను నిర్ధారించిన తర్వాత, ఈ దుర్ఘటన ఎలా జరిగిందో పారదర్శకంగా చెబుతామని ఆయన అన్నారు. ఈ క్రమంలో ఊహాగానాల విషయంలో సహనం వహించాలని కోరారు. ఒక సాధారణ విమానం ఎందుకు ఇంత పెద్ద విపత్తుగా మారిందో తెలుసుకోవడానికి శిక్షణ పొందిన పరిశోధకులకు సమయం ఇవ్వాలని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా, టాటా గ్రూప్‌కు చెందింది. ఈ విమానయానాన్ని 2022 జనవరి 27న అధికారికంగా టాటా గ్రూప్ స్వాధీనం చేసుకుంది. ఇది 69 సంవత్సరాల తర్వాత జరిగింది. ఎయిర్ ఇండియా 1932లో ఎయిర్ ఇండియా టాటాచే స్థాపించబడింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తే బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్, జూన్ 12న సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఎగురుతున్న వెంటనే మధ్యాహ్నం క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో 242 మందిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో 12 సిబ్బంది ఉన్నారు. టాటా గ్రూప్, ఇప్పటికే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.1 కోటి పరిహారం ప్రకటించింది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967